




# అక్షరకలం

epaper. aksharakalam. com

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక


సంపుటి : 19 సంచిక : 49 | 30-04-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## మేమే లేకపోతే మీరు ఫ్రెంచ్ మాట్లాడాల్సి వచ్చేది

### ట్రంప్‌కు బ్రిటన్ రాజు ఛార్లెస్ చురకలు

బ్రిటిష్ వారు లేకపోతే అమెరికా ప్రజలు ఫ్రెంచ్ మాట్లాడాల్సి వచ్చేదంటూ బ్రిటన్ రాజు ఛార్లెస్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఎద్దేవా చేస్తూ చురకలు అంటించారు. మంగళవారం రాత్రి అధ్యక్ష కార్యాలయంలో జరిగిన స్టేట్ డిన్నర్‌లో ఆయన సరదాగా మాట్లాడుతూ.. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా సహాయం చేయకపోతే యూరోపియన్ దేశాల ప్రజలు జర్మన్, జపనీస్ మాట్లాడేవారని ట్రంప్ గతంలో అన్న మాటలను బ్రిటన్ రాజు గుర్తుచేశారు.

2




## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది.

2



## మేము చేయని ప్రజా పోరాటం లేదు

రాష్ట్రంలో టీజేఎస్ పాల్గొనని ప్రజా పోరాటాలు లేవని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ఆ పార్టీ అధ్యక్షుడు కోదండరాం పాల్గొన్నారు. రాజకీయా వ్యూహాల్లో భాగంగానే కాంగ్రెస్‌కు మద్దతిచ్చాం. మంత్రులం, ఎమ్మెల్యేలం కావాలని మాకు లేదు. మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు. అవసరమైనప్పుడు ప్రజలకు తోడుగా ఉన్నాం. మే 12న జరిగే ప్లీనరీలో కీలక నిర్ణయాలు తీసుకుంటాం అని అన్నారు.

2

# ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

### ప్రతిపాదనలు సిద్ధం చేశాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మంత్రి బుధవారం మీడియాతో మాట్లాడారు. తుమ్మడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యో ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు.



2 లో..



### దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా

# కాంగ్రెస్‌దే విజయం

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు.



వార్త 2లో

### తండ్రికి విలువ ఇవ్వని

# కవిత అమ్మ ఎలా అవుతుంది

**అన్నమీద కోపంతో తండ్రిని తిడితే ఎలా**

**ఎంతయినా కెసిఆర్ ఉద్యమకారుడు కదా**

**కెసిఆర్ లేకుంటే కవిత ఎక్కడ ఉండేవారు**

**లిక్కర్ కేసులో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదు**

**తనకు పదవి ఇస్తే మరింత బాగా పనిచేస్తా**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



2 లో..

తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కవితను ఉద్దేశించి ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. ఈ మేరకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



2

## రిటైర్డ్ ఉద్యోగులకు తీపి కబురు

**బకాయిల చెల్లింపులకు వేయికోట్ల విడుదల ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ**

### రాష్ట్రంలో పర్యాటక

# రంగానికి కొత్త కళ

**హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణ**

**పర్యాటక కేంద్రాల్లో వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనలు**

**పర్యాటకశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి**



2

### హయత్ నగర్ లో ఉద్రిక్తత...

# అక్రమ కట్టడాలు కూల్చివేత

హైదరాబాద్:అక్షరకలం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూరులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కుంట్లూరులో ప్రజయ్ గుల్మహార్ గ్రేటెడ్ కమిటీలో రోడ్డు కబ్జా చేసి నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చేశారు. ప్రజయ్ గుల్మహార్ గ్రేటెడ్ కమిటీలో రోడ్డు కబ్జా చేశారంటూ బాధితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు అక్కడికి చేరుకొని అక్రమ కట్టడాలను కూల్చివేస్తుండగా గ్రేటెడ్ కమ్యూనిటీ కాలనీవాసులు అడ్డుకున్నారు. ఎలాగైనా కూల్చి వేస్తామంటూ హైడ్రా అధికారులు భీష్మించుకొని కూర్చోవడంతో రెండు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. పోలీసులు భారీగా చేరుకొని కాలనీ వాసులను బయటకు పంపించారు. వెంటనే హైడ్రా సిబ్బంది బుల్డోజర్లతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు.

# ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

## ప్రతిపాదనలు సిద్ధం చేశాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి





ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మంత్రి బుధవారం మీడియాతో మాట్లాడారు. తుమ్మడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరగనున్న సమీక్షా సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్ట్‌లు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్ట్‌లు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. అచిఖఖా డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఔఆ÷ూంకు సమగ్రంగా సమాచారం అందించాలి.' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు.

## దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

### దేశంలో బీజేపీ కులమతాల పిచ్చి రేపుతోంది

### పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్






నిజామాబాద్, అక్షరకలం ప్రతినిధి



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## మేమే లేకపోతే మీరు ఫ్రెంచ్ మాట్లాడాల్సి వచ్చేది

### ట్రంప్‌కు బ్రిటన్ రాజు ఛార్లెస్ చురకలు

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

బ్రిటిష్ వారు లేకపోతే అమెరికా ప్రజలు ఫ్రెంచ్ మాట్లాడాల్సి వచ్చేదంటూ బ్రిటన్ రాజు ఛార్లెస్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఎద్దేవా చేస్తూ చురకలు అంటించారు. మంగళవారం రాత్రి అధ్యక్ష కార్యాలయంలో జరిగిన స్టేట్ డిన్నర్‌లో ఆయన సరదాగా మాట్లాడుతూ.. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా సహాయం చేయకపోతే యూరోపియన్ దేశాల ప్రజలు జర్మన్, జపనీస్ మాట్లాడేవారని ట్రంప్ గతంలో అన్న మాటలను బ్రిటన్ రాజు గుర్తుచేశారు. 'అధ్యక్షా.. అమెరికా లేకపోతే యూరోపియన్ దేశాలు జర్మన్ మాట్లాడేవని మీరు ఇటీవల వ్యాఖ్యానించారు. నేనేం చెబుతున్నానంటే ఒకవేళ మేము లేకపోతే, మీరు ఫ్రెంచ్ మాట్లాడేవారు' అని చార్లెస్ చమత్కరించారు. 250 ఏళ్ల క్రితం అమెరికాకు స్వాతంత్ర్యం రాకముందు.. ఈ దేశంపై పట్టు కోసం బ్రిటన్, ఫ్రాన్స్ చేసిన ప్రయత్నం గురించి ఆయన ప్రస్తావించారు. లండన్–వాషింగ్టన్ మధ్య ఉన్న ప్రత్యేక సంబంధాన్ని కొనియాడారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. స్టేట్ డిన్నర్‌లో అద్భుతమైన ప్రసంగం చేసినందుకు బ్రిటన్ రాజును అభినందించారు. ఇరాన్‌తో యుద్ధం విషయంలో తమకు మద్దతిచ్చేందుకు ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్ ముందుకు రాకపోవడాన్ని విమర్శించారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు తీపి కబురు

### బకాయిల చెల్లింపులకు వేయికోట్ల విడుదల

### ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఇటీవల కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా తొలివిడతలో బుధవారం వేయికోట్లను ఆర్థికశాఖ విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టమైన ఆదేశాల మేరకు, ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం రూ. 1000 కోట్ల నిధులను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ మేరకు నిధుల విడుదల చేయటం జరిగింది. గత ఏడాది ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా ప్రభుత్వం నెలకు రూ. 700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఆ ప్రకారంగా మార్చి 2026 వరకు ప్రతినెల ఉద్యోగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం అమలు చేసింది. అయితే, ఉద్యోగుల ఆర్థిక అవసరాలను, వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా గమనించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆ మొత్తాన్ని రూ. 1000 కోట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ నెలకు సంబంధించిన వెయ్యి కోట్ల రూపాయలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను సర్కార్ చెల్లించింది. దీంతో 2025 అక్టోబర్ వరకు బకాయిలను ప్రభుత్వం క్లియర్ చేసింది. గతంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు ప్రతి నెల ఉద్యోగుల బకాయిల కోసం ప్రభుత్వం రూ.700 కోట్ల చొప్పున చెల్లిస్తూ వస్తోంది. ఏప్రిల్ బకాయిల చెల్లింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచింది. మిగిలిన ఉద్యోగులకు సంబంధించి త్వరలోనే నెలకు వెయ్యి కోట్ల చెప్పున విడుదల చేస్తూ బకాయిలన్నింటీని క్లియర్ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఉద్యోగుల మెడికల్ బిల్లులను కూడా ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా ప్రభుత్వం చెల్లిస్తోంది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలన్నింటినీ ఈ నిధులతో పూర్తిగా క్లియర్ చేశారు. తమ పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది సీనియర్ సిటిజన్లకు ఇది గొప్ప ఊరటనిచ్చే అంశం. ఉద్యోగుల ఆరోగ్య అవసరాలకు సంబంధించి మెడికల్ బిల్లులను ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా, ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు చెల్లించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రస్తుతం మెడికల్ బిల్లుల చెల్లింపులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ఉద్యోగుల ఆరోగ్య భద్రత విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క రోజు కూడా జాప్యం లేకుండా మెడికల్ బిల్లుల చెల్లింపులు రెగ్యులర్ గా జరిగేలా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉపముఖ్యమంత్రి చొరవతో పెద్ద మొత్తంలో నిధులు విడుదల కావడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

### మొత్తం 95.1 శాతం ఉత్తీర్ణత

### 96.26 శాతం ఉత్తీర్ణతతో ముందున్న బాలికలు

### ఫలితాల్లో ములుగు జిల్లా ఫస్ట్..హైదరాబాద్ లాస్ట్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ఎస్ఎస్సి రిజల్ట్స్ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు. ఇకపోతే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం నమోదయ్యింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. గ్రేడ్స్ మాత్రమే కాకుండా స్లబెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు.

## రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ

### హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణ

### పర్యాటక కేంద్రాల్లో వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనలు

### పర్యాటకశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి

హైదరాబాద్,

రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ తీసుకురావాలని ఉన్నతాధికారులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన పర్యాటక మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త శోభను తీసుకొచ్చేందుకు పలు అంశాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చించారు. హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివరిలో నవంబర్ లేదా డిసెంబర్‌లో వీటిని నిర్వహించేందుకు ప్లాన్ చేయాలని సూచించారు. రాష్ట్రంలోని కీలక పర్యాటక కేంద్రాల్లో వారాంతంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. సోమశిల, రామప్ప, యాదాద్రి ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. గోల్కొండ, తారామతి బరాదరిలలో జరుగుతున్న పనులపై ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షించారు. పర్యాటక ప్రాంతాల్లో కనీస సౌకర్యాల ఏర్పాట్లపై రాజీ లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, టెంట్లు, గ్లాస్ హౌస్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. రహదారి పక్కన విశ్రాంతి కేంద్రాలు అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రతి టూరిజం ప్రాజెక్ట్‌కు నోడల్ అధికారులను నియమించాలన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సమన్వయంతో నగరాన్ని సుందరీకరిస్తామని తెలిపారు. స్కైవాక్‌లు, శిల్పాలతో హైదరాబాద్‌కు కొత్త ఆకర్షణ తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. ÷లంగాణను వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. మెడికల్, వెల్నెస్, గోల్ఫ్, ఫిలిం టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మధ్య ప్రాచ్య దేశాల్లో తెలంగాణ టూరిజంపై ప్రచారం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. చైనా, వియత్నాం టూరిజం మోడళ్ల గురించి అధ్యయన యాత్రలపై ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వరంగల్, సోమశిలలో త్రీ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్ల ప్రతిపాదనలు వచ్చాయని మంత్రి జూపల్లి చెప్పారు. రామప్ప దేవాలయం వరకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాజెక్టులకు నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు.



## తండ్రికి విలువ ఇవ్వని కవిత అమ్మ ఎలా అవుతుంది

### అన్నమీద కోపంతో తండ్రిని తిడితే ఎలా

### ఎంతయినా కెసిఆర్ ఉద్యమకారుడు కదా

### కెసిఆర్ లేకుంటే కవిత ఎక్కడ ఉండేవారు

### లిక్కర్ కేసులో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదు

### తనకు పదవి ఇస్తే మరింత బాగా పనిచేస్తా

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

యాదాద్రిభువనగిరి, అక్షరకలం ప్రతినిధి

తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కవితను ఉద్దేశించి ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. ఈ మేరకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు. మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు, రాజకీయ చర్యలపై స్పందిస్తూ ఆయన పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కవిత పార్టీ ఏర్పాటు విషయాన్ని రాజగోపాల్ రెడ్డి 'బిగ్ జోక్'గా అభివర్ణించారు. అదే విధంగా టిఆర్ఎస్ పేరుతో పార్టీ పెట్టడం మరో జోక్ అని వ్యాఖ్యానించారు. కవితకు ఉన్న గుర్తింపు కేవలం ఒక ఉద్యమకారుడు బిడ్డగా మాత్రమేనని, ఆమె స్వతంత్ర రాజకీయ నాయకత్వం ఇంకా నిరూపించుకోలేదని అన్నారు. మొదటి సమావేశంలోనే తన తండ్రి అయిన కేసీఆర్‌ను విమర్శించడం సరైంది కాదని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తండ్రిపై గౌరవం, ప్రేమ ఉండాలని, అలాంటి విలువలు లేకపోతే ఆమె వ్యక్తిత్వం ప్రశ్నార్థకమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందిఅంటూ ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే కవిత అన్నపై ఉన్న కోపాన్ని తండ్రిపై చూపడం సరికాదని అన్నారు. కుటుంబ సమస్యలను రాజకీయ వేదికపైకి తీసుకురావడం సరైన పద్ధతి కాదని ఆయన సూచించారు. కవితపై ఉన్న మద్యం కుంభకోణం ఆరోపణల విషయమై.. ఆమెకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని, నిర్దోషి అని తేలలేదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం డబ్బులు ఉన్నాయనే కారణంతో పార్టీ పెట్టడం అంత సులువు కాదని, అది పాన్ షాప్ పెట్టినంత ఈజీ కాదని వ్యాఖ్యానించారు. తనంతట తాను పోటీ చేసినా కవితకు డిపాజిట్ కూడా రాదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఇక తన రాజకీయ భవిష్యత్తుపై మాట్లాడుతూ, అధిష్టానం తనకు పెద్ద పదవి ఇస్తే ఆ బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తానని తెలిపారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## మేము చేయని ప్రజా పోరాటం లేదు

### మంత్రి పదవి కావాలని ఎప్పుడూ అడగలేదు

### ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో టీజేఎస్ పాల్గొనని ప్రజా పోరాటాలు లేవని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ఆ పార్టీ అధ్యక్షుడు కోదండరాం పాల్గొన్నారు. రాజకీయా వ్యూహాల్లో భాగంగానే కాంగ్రెస్‌కు మద్దతిచ్చాం. మంత్రులం, ఎమ్మెల్యేలం కావాలని మాకు లేదు. మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు. అవసరమైనప్పుడు ప్రజలకు తోడుగా ఉన్నాం. మే 12న జరిగే ప్లీనరీలో కీలక నిర్ణయాలు తీసుకుంటాం అని అన్నారు. 'మేము ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టులు కావాలని అడుగుతున్నాం. ఈసారి మా పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని నమ్ముతున్నాం' అని అన్నారు. 'గత ప్రభుత్వంలో ఎవరినైనా కలవాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఇంట్లోనే ఫోన్ పెట్టి, జాగ్రత్తగా రమ్మని చెప్పేవాళ్లు. భయం అంటే ఏంటో గత ప్రభుత్వం చూపించింది' అని విమర్శించారు. అమరుల స్ఫూర్తి యాత్రకు కూడా పర్మిషన్ ఇవ్వలేదని కోదండరాం గుర్తు చేశారు. ప్రజల నుంచి దూరంగా ఉంటే ఏ పార్టీ అయినా బతకదని, అందుకే కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని అన్నారు. 'మేం సరిగ్గానే ఉన్నాం. ప్రజలే మారాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. కుటుంబ లోపాలను కవిత బయటపెడుతున్నారని అన్నారు. పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకుండానే చెబుతున్నట్లు ఉందని అన్నారు. ఓట్లు, సీట్లు కావాలంటే పార్టీని వేరేలా నడపాలని.. తాము మార్పు కోసమే పార్టీని నడుపుతున్నామని స్పష్టం చేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా ఉండలేమని, ఈసారి కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ముందు నుంచే నియోజక వర్గాలను ఎంచుకుని పని చేస్తామన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు కోదండరాం తెలిపారు.

# పది ఫలితాల్లో నల్గొండ “పది”లం

## పదవ తరగతి ఫలితాలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల సత్తా




**మందమర్రి, ఏప్రిల్ 29 అక్షర కలం:**

2025-26 పదవ తరగతి ఫలితాలలో పట్టణంలోని శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటారు. 580 మార్కులతో టి హర్షిత్ మండలం టాప్ తో మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఎస్ సద్విన్ 579 మార్కులు, కే ఇతిశ్రీ 577, ఎ సత్యసాత్విక్ 572, జి సహస్ర 571 సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం అరవిందరెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ నాగరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్, డీన్ రవి, రవితేజ, స్పందన, భవాని జ్యోతిర్మయి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో గ్రీన్ వుడ్ ప్రభంజనం

**మందమర్రి, ఏప్రిల్ 29 అక్షర కలం:**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు మాటేటి నిహాల్ 581 మార్కులు, సందేనబోయిన తనుశ్రీ 578 మార్కులు, చుంచు సాయి తేజస్వి 577 మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్ తెలిపారు. పదవ తరగతిలో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించారన్నారు. మొత్తం 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో 27 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ భరద్వాజ నాయుడు, ఏజిఎం పవన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, హెడ్ మిస్సెస్ క్రిస్టినా పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## నాగార్జున సాగర మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల సంచలనం....

**పదవ తరగతి పరీక్షలలో 100%**

**ఉత్తీర్ణత, 107 మందికి 500 పై మార్కులు....**

**అక్షర కలం నాగార్జున సాగర్ / నందికొండ:-**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, నాగార్జున సాగర్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారని ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ పాఠశాలలో 130 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో 107 మంది 500 పైగా మార్కులు సాధించడం విశేషం. 600 మార్కులకు గాను ు. హనోక్ 567 మార్కులతో ప్రథమ స్థానం , మామిడి జశ్వంత్ 566 మార్కులతో ద్వితీయ స్థానం పొందారనీ తెలిపారు .సెక్రటరీ శ్ సైదులు మార్గదర్శనం, =జూ స్వప్న ఆశీస్సులు, విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల సమిష్టి కృషి, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ ఘనత సాధ్యమైందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.ఉత్తీర్ణులైన విద్యార్థులను, టాపర్స్‌ను, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఫీజు రియాంబర్స్ మెంట్ విషయంలో ముందస్తు అరెస్ట్



**గద్వాల్ అక్షర కలం**

జోగులాంబ గద్వాల జిల్లాలో ఉండే ప్రవేటు కలశాలలు పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరినీ అవాలంబిస్తూ బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్యను బంద్ కు పిలుపు నివ్వడంతో పోలీసులు డి ఎస్పీ కార్యాలయం సమీపంలో ముందస్తు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.

## జూనియర్ అసిస్టెంట్, స్టెనో-టైపిస్ట్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం....

**- మే 15లోపు దరఖాస్తు చేసుకోవాలి....**

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ జి.నీలిమ.....**

**మెదక్/ కొల్చారంఏప్రిల్ 29(అక్షర కలం):-**

మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (లీగల్ సర్వీస్ అథారిటీ)లో ఖాళీగా ఉన్న ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక స్టెనో-టైపిస్ట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ జి.నీలిమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.2026 మే 1వ తేదీ నుంచి మే 15వ తేదీలోపు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణత కలిగి ఉండాలి. స్టెనో-టైపిస్ట్ పోస్టుకు డిగ్రీతో పాటు ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్, టైప్ రైటింగ్ హయ్యర్ గ్రేడ్ అర్హత తప్పనిసరి అని పేర్కొన్నారు.
మరిన్ని వివరాల కోసం జిల్లా కోర్టు వెబ్‌సైట్ లేదా కోర్టు నోటీస్ బోర్డును సంప్రదించాలని చైర్ పర్సన్ నీలిమ తెలిపారు.

---

**98.47 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో టాప్ 10 లో చోటు**

**ఈసారి కూడా బాలికలదే హవా**

**వంద శాతం ఫలితాలతో సత్తా చాటిన బిసి, మైనార్టీ, గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు**

**హర్షం వ్యక్తం చేసిన విద్యాశాఖ అధికారులు**

**జూన్ 5 నుండి సప్లమెంటరీ పరీక్షలు**

**మే 14 వరకు రీ వెరిఫికేషన్ కు గడువు**

**విఫలమైన విద్యార్థులకు నేటి నుండి రెమిడీయల్ తరగతులు**

**విద్యార్థులు, అధికారులను అభినందించిన కలెక్టర్**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

పదవ తరగతి ఫలితాల్లో నల్లగొండ జిల్లా తన సత్తా చాటింది. బుధవారం విడుదలైన ఫలితాల్లో జిల్లా విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయిలో 10వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఫలితాలు గణనీయంగా మెరుగుపడటం విశేషం. అంకెల్లో ఫలితాల సందడి.. జిల్లావ్యాప్తంగా మొత్తం 19,667 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, వారిలో 19,366 మంది (98.47) శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎప్పటిలాగే ఈసారి కూడా బాలికలు బాజీ కొట్టారు. 9,536 మంది బాలికలు పరీక్ష రాయగా, 9,417 మంది (98.75)శాతం పాసై బాలుర కంటే ముందున్నారు. 10,131 మంది బాలురు పరీక్షకు హాజరుకాగా, 9,949 మంది (98.2)శాతం ఉత్తీర్ణులయ్యారు.

**గురుకులాల ప్రభంజనం...**

ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, బీసీ, మైనార్టీ, గిరిజన గురుకుల పాఠశాలలు ఈసారి అసాధారణ ఫలితాలను సాధించాయి. జిల్లాలోని పలు గురుకులాలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి తమ ప్రత్యేకతను చాటుకున్నాయి. నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన వాతావరణం వల్లే ఇది సాధ్యమైందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, మహాత్మ జ్యోతిబాపూలే (బిసి), మైనార్టీ, గిరిజన గురుకుల పాఠశాలలు 100 శాతం ఫలితాలను సాధించి జిల్లా గర్వపడేలా చేశాయి. అయితే జిల్లా విద్యార్థులు, ఉపాధ్యాయుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు అద్భుతమైన ఫలితాలు సాధించడం సంతోషకరమని జిల్లా విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

**'రెమిడియల్' తో అండ...**

పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థుల కోసం జిల్లా కలెక్టర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులు కుంగిపోకుండా, వారిని అడ్వాన్స్ సప్లిమెంటరీకి సిద్ధం చేసేందుకు నేటి నుండే రెమిడియల్ (ప్రత్యేక) తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు డీఈఓ బిక్షపతి సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు

**-ముఖ్యమైన సమాచారం...**

రీ-వెరిఫికేషన్... ఫలితాలపై సంతృప్తి లేని వారు రీ వెరిఫికేషన్ కోసం నేటి నుండి మే 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి సబ్జెక్టుకు రూ.1000 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అడ్వాన్స్





సప్లిమెంటరీ పరీక్షలు... జూన్ 5వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు నిర్వహించబడతాయి. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుంది. జిల్లా విద్యార్థులు సాధించిన ఈ విజయం గర్వకారణం. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల కష్టం ఫలితాన్ని ఇచ్చాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందకుండా రెమిడియల్ తరగతులను సద్వినియోగం చేసుకొని సప్లిమెంటరీలో విజయం సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారులు సూచించారు.

**పాఠశాలల వారీగా....**

ఎయిడెడ్ పాఠశాలల్లో 99.65 శాతం ఫలితాలు, ఆశ్రమ పాఠశాలలు, బీసీ, మైనారిటీ, గిరిజన గురుకులాలలో 100 శాతం ఫలితాలు, ప్రభుత్వ పాఠశాలలో 95.75 శాతం ఫలితాలు, కేజీబీవీ లో 98.47 శాతం, మోడల్ స్కూల్ లలో 98.67 శాతం, ప్రైవేటు పాఠశాలలో 99.39 శాతం, సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాలలో 99.75 శాతం, జడ్పీ పాఠశాలలో 96.89 శాతం ఫలితాలు వచ్చాయి.

---

# అధిక పంట దిగుబడి సాధించేందుకు రైతులు మెలకువలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29:**

జిల్లాలో వ్యవసాయ సాగులో అధిక పంట దిగుబడి సాధించేందుకు రైతులు మెలకువలు పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో సన్నరకం వడ్ల సాగుపై రైతులు దృష్టి సారించేలా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు పంట సాగులో అవసరమైన మెలకువలు, సూచనలు అందించాలని, నాణ్యమైన పంట దిగుబడి సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి బోనస్ అందిస్తున్నందున రైతులకు ఆర్థిక లాభం చేకూరేలా వచ్చే వానాకాలం సీజన్ లో సన్న రకం వడ్లను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 1 లక్ష 57 లక్షల ఎకరాలలో అంచనా పంట సాగు విస్తీర్ణం గుర్తించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు రైతులు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చినట్లైతే ఎలాంటి కోతలు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు అవసరమైన ప్యాడి క్లీనర్లు, కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, రైతులకు త్రాగునీరు, నీడ ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు లబ్ధి చేకూరేలా పంట సాగు చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# భూసేకరణలతో రైతుల గుండెల్లో రైళ్లు !

**రాజధాని అమరావతికి ఇప్పటికే 32వేల ఎకరాలు సేకరించారు. మరో దశలో భూసేకరణకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు సరైన పరిహారం దక్కలేదు. ప్లాట్లు కూడా దక్కలేదు. కౌలు కూడా అరకొరగా అందచేస్తున్నారు. అయినా రైతులు రాజధాని కోసం సర్వస్వం త్యాగం చేశారు. మరిన్ని భూములు సేకరించే ప్రయత్నంలో కొంత వ్యతిరేకత తప్పడం లేదు. మూడు పంటలు పండే, కృష్ణా పరివాహక భూములు ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. రైతులకు మంచి ధరలు ఇచ్చి కొనడంలో కూడా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. గతంలో ఇచ్చిన భూముల రైతులకు పెద్దగా దక్కింది కూడా లేదు. ఇప్పుడది చాలదన్నట్టు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు ఒఆర్ఆర్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్‌టిఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకూ కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పారు.**

దీంతో ఇప్పటికే మూడుసార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలిపారు. మరోమారు భూసేకరణ పిడుగు పడడంతో వారు ఆందోళనలో ఉన్నారు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరికాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఎఐ) డిపిఆర్ కూడా సిద్ధం చేసి, ముందుకు పోతుండడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమే. వారికి భూమికి భూమి ఇచ్చివుంటే సమస్యలు వచ్చి ఉండేవి కావు. రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడం సరైన పద్ధతికాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూ యజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులిలా వుండగానే ఏలినవారు రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు అదురుతున్నాయి. అదేపనిగా వేల ఎకరాలు సేకరించడం వెనక రియల్ మోసం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తొలుత రాజధాని



కోసం ప్రతిపాదించిన భూమితో సరిపెట్టుకోకుండా మరోమారు భూసేకరణకు దిగారు. ఇప్పుడు ఓఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన పక్రియ అమరావతి ఔటర్‌రింగు రోడ్డు ప్రతిపాదిత గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజస మైనది. నయాయబద్ధమైనది కూడా. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించలేదు. ఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యా యని, నీటి ఒత్తిడి కూడా ఎన్‌టిఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్అండ్‌బి, జలవనరులు, ఎన్‌హెచ్ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది. భూమి కోల్పోయే రైతులను, నష్టపోయే ప్రజలను భాగస్వాములను చేసి వారి ఆమోదంతోనే ముందుకు వెళ్లడం అన్ని విధాలా మంచిది. అలాగే భూములు కావాల్సి వచ్చినప్పుడు బహిరంగ మార్కెట్ ధరలు చెల్లించి సేకరించడం అవసరం. అంతేగానీ రైతులను మభ్యా పెట్టి, వారిని కూలీలుగా దిగజార్చే చర్యలు మాత్రం సహించరానివి.

# సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29:**

సైబర్ మోసాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. బుధవారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి ఎస్ఐ మధుసూదన్, కళాశాల ప్రిన్సిపల్ కె



సుజాత, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆన్లైన్ లో సురక్షితంగా ఉండే విధానాలను తెలుసుకొని ఉండాలని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి అత్యవసర సహాయం కోసం సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, పిల్లల సమస్యల కోసం చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింక్ లతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీ ఏదైనా.. పరిష్కారం పక్కా!

## – మూడు నెలల్లోగా పెండింగ్ సమస్యలన్నీ క్లియర్
## – సాధాబైనామాలకు 45 రోజుల్లోనే విముక్తి
## – త్వరలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ
## – ఆరెంపుల క్లస్టర్ 'ప్రజాదర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గర్జన

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం రూరల్: ప్రజా ప్రభుత్వం ప్రజల ముంగిటకే వచ్చిందని, ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు





కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

### గడువులోగా పరిష్కారం.. అధికారులకు ఆదేశం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "సాధారణ సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించాలని అధికారులకు సూచించాం. ఇక ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు గరిష్టంగా 3 నెలల గడువు విధిస్తున్నాం. ఈలోపు ప్రతి దరఖాస్తుకు ఒక స్పష్టమైన పరిష్కారం చూపడమే మా లక్ష్యం" అని ప్రకటించారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సాధాబైనామా సమస్యలను 45 రోజుల్లోనే కొలిక్కి తెస్తామని కీలక ప్రకటన చేశారు.

### పేదల సొంతింటి కల.. మా బాధ్యత

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇళ్లు లేక ఇబ్బంది పడ్డ పేదలకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తూ పారదర్శకత పాటిస్తున్నాం అని తెలిపారు. త్వరలోనే రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుడతామన్నారు. రూరల్ మండల పరిధిలోని 12 గ్రామాల్లో గత రెండున్నరేళ్లలో రూ.386 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు.

### అన్నదాతకు వెన్నుదన్నుగా..

రైతుల సంక్షేమంలో తమ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. రూ. 20,656 కోట్లతో 25 లక్షల మందికి రైతు రుణమాఫీ పూర్తి చేశామని, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తున్నామని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ల కోసం వేచి చూస్తున్న అర్హులకు త్వరలోనే శుభవార్త చెబుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల చీఫ్ ఇంజనీర్లు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి. ఫలితాల్లో త్రివేణి జైత్రయాత్ర

**అక్షర కలం /ఖమ్మం నగరం :**

నేటి యా రాజ – 26 ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ప్రగతిపథాల తెలంగాణలో ప్రభంజన ఫలితాల త్రివేణి సంచలన రికార్డును సాధించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు విడుదలైన పదవతరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా|| గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు పత్రికకు ఓ ప్రకటనను విడుదల చేశారు. త్రివేణి అన్ని బ్రాంచీలలో గల తమ విద్యార్థులు ఎస్ఎస్ సి లో 600మార్కులకగానూ 595 మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే వరుసగా 595, 592, 591, 591, 587, 586, 586, 586, 586, 585, 585, 585, 585, 584, 583, 583, 583, 583, 583, 583, 582, 582, 582, 582, 581, 581, 581, 581, 581, 581, 581, 580..... వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది త్రివేణి. 580 మార్కులకు పైగా 33 మంది విద్యార్థులు, 570 మార్కులకు పైగా 81 మంది, 550 మార్కులకు పైగా 268 మంది, 500 లకు పైగా మార్కులను 750 మంది త్రివేణీయులు సూపర్ సక్సెస్ సాధించారని తెలిపారు. గతంలో గ్రేడుల విధానంలోనైనా, నేడు మార్కులు గ్రేడుల విధానంలోనైనా త్రివేణికి తిరుగులేదని తెలిపారు. అలాగే అత్యధిక బ్రాంచీలలో 100% పాస్ పర్సంటేజ్ తో మరోసారి తెలంగాణ నెం.1గా త్రివేణి




నిలిచిందని తెలిపారు. ఇన్ని విజయాలకు కారణం మారే తరానికి, మారే విద్యావిధానాలకు అనుగుణంగానూ, నేటి పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యాప్రణాళికలను రూపొందించి తదనుగుణంగా విద్యనందిస్తున్నామని తెలిపారు. అలాగే తమ విద్యాసంస్థలో అనుభవం, అంకితభావం గల బోధనా సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. రాజ లో టాప్ గ్రేడ్ ల సాధనకే పరిమితంకాక, జాతీయస్థాయి పోటీ పరీక్షలైన ××, చీజుజు, జీూా, చీూజు, రాస్ఫూxూణ వంటి రేపటి పోటీపరీక్షల్లో కూడా విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని, వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. ఈ విజయాలు హైదరాబాద్, ఖమ్మం మరియు కొత్తగూడెంలో గల తమ బ్రాంచీల నుండి సాధించామని ఈ సందర్భంగా రాజ లో విజయం సాధించిన విద్యార్థులకు, ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, బోధన, బోధనేతర సిబ్బందికి తమ శుభాభినందనలను తెలిపారు.

# చిట్యాల పోలీసుల యాక్షన్

## నిందితుడు అరెస్ట్, కారు స్వాధీనం

**అక్షర కలం : చిట్యాల**

విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందిని అడ్డుకుని, వారిపై దురుసుగా ప్రవర్తించి తప్పించుకు తిరుగుతున్న నిందితుల్లో ఒకరిని చిట్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం అరెస్ట్ అయిన వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన బలెనో కారును స్వాధీనం చేసుకున్నారు. ఏప్రిల్ నెల 25న విజయవాడ ఆటోనగర్‌లోని ఓ వ్యక్తికి 'ఫ్రాంక్ పేమెంట్ యాప్' ద్వారా నకిలీ మెసేజ్ పంపి, రూ. 13,000 నగదు కాజేసిన నలుగురు నిందితులు హైదరాబాద్ వైపు కారులో పారిపోతుండగా చిట్యాల వద్ద పోలీసులు తనిఖీ చేశారు. ఆ సమయంలో పోలీసులను నెట్టివేసి నిందితులు పరారయ్యారు. నమ్మదగిన సమాచారంతో చిట్యాల ఎస్ఐ రవి కుమార్ బృందం బుధవారం బస్టాండ్ సమీపంలో తనిఖీలు చేపట్టి బుద్ధ హేమసాయి (అనకాపల్లి జిల్లా) అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన ముగ్గురు నిందితులు అయినా హరి, సురేష్, బాలు కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. విధుల్లో ఉన్న పోలీసులను అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రతిభ కనబరిచిన ఎస్ఐ రవి కుమార్ , ఏఎస్ఐ వెంకన్న మరియు సిబ్బంది ఆనంద్, మహేష్, వెంకన్న నల్గొండ డీఎస్పీ శివరామ్ రెడ్డి అభినందించారు.



# స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

## --రీజనల్ సెక్రటరీ బర్రె సుదర్శన్


**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

నాగార్జున గ్రామీణ బ్యాంక్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా "స్వర్ణోత్సవ ఉత్సవాలను" యాదగిరిగుట్ట లో గురువారం ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసామని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా రీజనల్ సెక్రటరీ బర్రె సుదర్శన్ బుధవారం తెలిపారు. యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మున్నూరు కాపు నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో స్వర్ణోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశామని ఆయన అన్నారు. ఈ స్వర్ణోత్సవ ఉత్సవాలకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ డి. శ్రీనివాసులు నాబార్డ్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్ పి. మోహనయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ కే. ప్రతాప్ రెడ్డి, మాజీ చైర్మన్ రామచంద్రా రెడ్డి, సంగమేశ్వర గ్రామీణ బ్యాంక్ మాజీ చైర్మన్ ఎస్ వెంకటేశ్వర రెడ్డి, సెక్రటరీ జనరల్ గణపతి హెగ్డే, మాజీ జనరల్ సెక్రటరీ, బి. రవికాంత్, గోల్డెన్ మారిశెట్టి వీరయ్య లు హాజరవుతారని ఆయన తెలిపారు. బ్యాంక్ ఏర్పాటు, అభివృద్ధి, ప్రయాణం, ఉద్యోగులు, పెన్షనర్లు, బ్యాంక్ సాధించిన ప్రగతి తదితర అంశాలను సమావేశంలో చర్చిస్తారని ఆయన అన్నారు. సభ్యులు, ఉద్యోగులు,ఖాతాదారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వర్ణోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# ధోనీ అభిమానులకు శుభవార్త

టీమిండియా మాజీ కెప్టెన్, సీఎస్కే దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ అభిమానులకు ఓ శుభవార్త అందింది. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభం నుంచి గాయం కారణంగా మైదానానికి దూరంగా ఉన్న ఎంఎస్ ధోనీ.. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరగబోయే మ్యాచ్ కోసం జట్టు సభ్యులతో కలిసి హైదరాబాద్ చేరుకున్నాడు. సీఎస్కే తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో ఎంఎస్ ధోనీ టీమ్ బస్సులో ప్రయాణిస్తున్న వీడియోను పోస్ట్ చేయడంతో ఈ రాత్రి మ్యాచ్‌లో 'తలా' బరిలోకి దిగుతాడా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. చీలమండ గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఈ సీజన్లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఎంఎస్ ధోనీ కోలుకోవడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుందని గతంలో ఫ్రాంచైజీ పేర్కొంది. ప్రస్తుతం ఆ గడువు ముగియడం, జట్టుతో కలిసి ఆయన హైదరాబాద్‌కు ప్రయాణించడంతో అభిమానుల్లో ఆశలు చిగురించాయి. అయితే మైదానంలో ధోనీ ప్రాక్టీస్ సెషన్లను గమనిస్తే ఆయన ఇంకా పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదని తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. ఎంఎస్ ధోనీ నెట్స్‌లో కేవలం లైట్ ప్రాక్టీస్ మాత్రమే చేస్తున్నాడు. ధోనీ ఇంకా పూర్తి బలంతో బ్యాటింగ్ చేయడం లేదని.. కేవలం త్రో-డౌన్లను మాత్రమే ఎదుర్కొంటున్నాడని తెలుస్తోంది. అలాగే కీపింగ్ ప్రాక్టీస్ కూడా ఇంకా మొదలుపెట్టలేదని సమాచారం. గత మ్యాచ్‌లకు జట్టుతో ప్రయాణించని ధోనీ.. ఈ సారి హైదరాబాద్‌కు రావడం సానుకూల అంశమే అయినప్పటికీ.. ఆయన నేరుగా తుది జట్టులోకి వస్తాడా అన్నది సందిగ్ధంగానే ఉంది. ఐపీఎల్ చరిత్రలో 278 మ్యాచ్‌లు ఆడి 5,439 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో ఉన్న ఎంఎస్ ధోనీ.. సీఎస్కేకు వెన్నెముక వంటి వాడు. ప్రస్తుతం 5 మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్.. తమ సొంత మైదానంలో గెలవాలని పట్టుదలతో ఉంది. మరోవైపు వరుస విజయాల జోరు మీదున్న చెన్నై.. ధోనీ రాకతో మరింత ఉత్సాహంగా ఉంది. మరి 44 ఏళ్ల ఈ గ్రేట్ ఫినిషర్ ఉప్పల్ స్టేడియంలో మెరుపులు మెరిపిస్తారో లేదో మరికొద్ది గంటల్లో తేలిపోనుంది.





# టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ!?

ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున పరుగుల విధ్వంసం సృష్టిస్తున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ త్వరలోనే టీమిండియా జెర్సీని ధరించబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం.. జూన్‌లో జరగనున్న భారత ఐర్లాండ్ పర్యటనకు వైభవ్ సూర్యవంశీ ఎంపికయ్యే అవకాశం ఉంది. ఈ పర్యటనలో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేస్తే.. భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అత్యంత చిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించనున్నాడు. సెలెక్టర్లు ఇప్పటికే వైభవ్ సూర్యవంశీ పేరును షార్ట్‌లిస్ట్ చేసినట్లు బీసీసీఐ వర్గాలు ధ్రువీకరించాయి. భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ భాగం కానున్నాడు. ఈ మ్యాచ్‌లు జూన్ 26, 28 తేదీలలో బెల్ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ మైదానంలో జరగనున్నాయి. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే ఈ సిరీస్ నిర్వహించనున్నారు. ఐపీఎల్‌లో వైభవ్ చూపుతున్న అసాధారణ ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు, అతనికి అంతర్జాతీయ స్థాయిలో అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఆడిన 12 మ్యాచ్‌ల్లో 37.66 సగటుతో 452 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 228.28గా ఉండటం గమనార్హం.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# జూన్ 25న పెద్ది విడుదల ఖాయం

రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' చిత్రం విడుదలపై క్లారిటీ వచ్చింది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఫైనల్‌గా జూన్ 25న విడుదల కానుందని రెండ్రోజులుగా వార్తలు హల్‌చల్ చేస్తున్న సంగతి తెలిసిందే! అయితే దీనిపై దర్శకుడు సాన బుచ్చిబాబు క్లారిటీ ఇచ్చారు. ధనుష్ హీరోగా నటించిన 'కర' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఆయన అతిథిగా హాజరయ్యారు. అక్కడ 'పెద్ది రిలీజ్ ఎప్పుడు అని అభిమానులు గోల చేయగా బుచ్చి విడుదల తేదిని ప్రకటించారు. ఎట్టి పరిస్థితుల్లో జూన్ 25 సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు. దీంతో అభిమానులు కాస్త ఊరట చెందారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో క్రీడా నేపథ్యంలో సాగే చిత్రమిది. ఇందులో చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన రెండు పాటలు దుమ్ము లేపేశాయి. త్వరలో ఓ డ్యూయెట్ రానుంది. ఆ తర్వాత శ్రుతీహాసన్, రామ్‌చరణ్‌పై చిత్రీకరిస్తున్న ప్రత్యేక గీతాన్ని విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. షూటింగ్ ఆలస్య, పోస్ట్ ప్రొడక్షన్ పనులు సమయం సరిపోకపోవడం వల్ల విడుదల వాయిదా పడిన సంగతి తెలిసిందే.



# ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్ సాయిపల్లవి కాదు కాదు...రుక్మిణీ వసంత్

జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి రూపొందించబోతున్న సంగీత సామ్రాజ్ఞి ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌లో సాయిపల్లవి నటించబోతోందనే వార్త కొంతకాలంగా మీడియాలో చక్కర్లు కొడుతోంది. అలానే ఆమె పేరుతో పాటు నయనతార పేరు కూడా ఆ మధ్య వినిపించింది. అలా మరో ఇద్దరు ముగ్గురి పేర్లనూ ఎమ్మెస్ సుబ్బులక్ష్మి పాత్రతో ముడి పెట్టి కొందరు ప్రచారం చేశారు. అయితే ఫైనల్‌గా సాయిపల్లవి దగ్గరే అది ఆగింది. కానీ ఇప్పుడు ఆ పాత్ర సాయి పల్లవి చేజారి... రుక్మిణీ వసంత్ ను చేరిందని వార్తలు వస్తున్నాయి. సాయిపల్లవికి ఈ పాత్ర చేయాలనే కోరిక బలంగా ఉన్నా... ఇప్పటికే ఆమె కమిట్ అయిన సినిమాల కారణంగా డేట్స్ అడ్జస్ట్ చేయలేక ఈ పాత్రను వదిలేసుకుందని అంటున్నారు. ఇదిలా ఉంటే... పలు కన్నడ, తెలుగు సినిమాలతో ఇప్పటికే దక్షిణాది సినీ అభిమానుల గుండెల్లో చోటు దక్కించుకున్న రుక్మిణి వసంత్ ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌లో నటిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.



# ధనుష్‌తో మరోమారు వెంకీ అట్లూరి జత

తమిళ నటుడు ధనుష్‌తో 'సార్' సినిమా తీసి విజయం అందుకున్నారు తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య బంధం బలపడింది. ధనుష్ నటించిన ఏ సినిమా తెలుగులో విడుదలైనా వెంకీ అట్లూరి ప్రమోషన్స్‌లో భాగమవుతున్నారు. 'సార్' కాంబినేషన్‌లో మరో సినిమా వస్తుందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. ఈ రూమర్స్ నిజమేనని స్పష్టమైంది. హైదరాబాద్‌లో జరిగిన 'కర' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వెంకీ అట్లూరి గెస్ట్‌గా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ధనుష్ వెంకీని ఉద్దేశించి మాట్లాడుతూ 'చివరి నిమిషంలో పిలిచినా వచ్చినందుకు థ్యాంక్స్. మీరు నాకు బ్రదర్‌లాంటివారు. 'సార్' లాంటి మంచి చిత్రాన్ని నాకు ఇచ్చారు. 'సార్' తర్వాత మీరో కథ నెరేట్ చేసి.. అదృశ్యమయ్యారు. ఆ కథను సంపూర్ణంగా తీసుకురండి. సినిమా చేయడానికి నేను రెడీగా ఉన్నా. మీ సక్సెస్‌కు చాలా ఆనందిస్తున్నా. మీ గత చిత్రం 'లక్కీ భాస్కర్' చాలా నచ్చింది. మీ రాబోయే సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' కు కూడా శుభాకాంక్షలు' అని అన్నారు. ధనుష్ నటించిన 'కర' సినిమా ఈ నెల 30న విడుదల కానుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పద్మావతి నగర్‌లో కొలువుదీరనున్న కలియుగ దైవం ---ఘనంగా భూమి పూజ



రూ. 2 కోట్లతో ఆలయ నిర్మాణం.. నా వంతు సహకారం అందిస్తా



## దేవాలయాల నిర్మాణం ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తుంది

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారశీ ఆయన నల్లగొండ పట్టణంలోని 41వ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ కాలనీ పార్క్‌లో నూతనంగా నిర్మించనున్న శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు ఆ స్వామిని దర్శించుకునే సందర్భంలో స్థానికంగా ఆలయం నిర్మించుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో మేలు చేస్తుందన్నారు. పార్క్ అభివృద్ధి కోసం రూ.70 లక్షలతో పనులు ప్రారంభించామని, ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు ఇదే పార్కులో కాలనీవాసులు సుమారు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న ఈ దేవాలయానికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నల్గొండ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, మేయర్ పట్టణంలోని ప్రతి వార్డులో తిరుగుతూ పచ్చదనం, చెట్ల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నారని ప్రశంసించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఇలాంటి దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు వేణుగోపాల్ రెడ్డి, కవిత, పద్మావతి కాలనీ అధ్యక్షులు నేతి రఘుపతి, కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ పరిరక్షణ మనందరి బాధ్యత

### ఎమ్మెల్యే బాలు నాయక్

### ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మరణం పట్ల భావోద్వేగ నివాళి



**అక్షరకలం దేవరకొండ**

పేద ప్రజల ప్రయాణానికి ప్రాణాధారమైన ఆర్టీసీని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో, బుధవారం దేవరకొండలోని తన నివాసంలో ఎమ్మెల్యేను కలిసిన ఆర్టీసీ సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఏ స్థాయిలో ఉన్నా మనిషి ప్రాణం అత్యంత విలువైనదని, ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న వేదన వర్ణనాతీతమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, కార్మిక సంఘాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమస్యలు ఎంత క్లిష్టంగా ఉన్నా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ప్రాణాలు తీసుకోవడం దేనికీ పరిష్కారం కాదని ఆయన పిలుపునిచ్చారు. పరస్పర చర్చలతో సమస్యలను అధిగమించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం ఎవరినీ శత్రువులుగా చూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్టీసీని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బందితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేల స్వభావాన్ని బట్టి సాగుతోనే లాభాలు

### ముదిగొండలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'



**అక్షరకలం దేవరకొండ**

ఆధునిక వ్యవసాయం అంటే కేవలం రసాయన ఎరువుల వాడకం మాత్రమే కాదని, నేల స్వభావాన్ని గుర్తించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడమేనని వ్యవసాయ శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బుధవారం ముదిగొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రధాన శాస్త్రవేత్త ఆర్. సుశీల మాట్లాడుతూ, యూరియా అతిగా వాడితే నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పెట్టుబడి భారం పెరుగుతుందని హెచ్చరించారు. పంట మార్పిడి పద్ధతులే రైతుకు సుస్థిర ఆదాయాన్నిస్తాయని తెలిపారు. వరి పరిశోధనా శాస్త్రవేత్త డాక్టర్ బి. లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ, మార్కెట్ గిరాకీ ఉన్న వంగడాలనే సాగు చేయాలని, సేంద్రీయ పద్ధతులకు ప్రాధాన్యతనిస్తూ నీటిని ఆదా చేయాలని సూచించారు. వ్యవసాయాధికారి కె. రవికుమార్ మాట్లాడుతూ, సాగులో ఎదురయ్యే చిన్న సమస్యలకైనా శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవడం వల్ల నష్టాలను నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల సర్పంచ్ వై. వెంకటేశ్వర్లు, గన్య నాయక్ తండా సర్పంచ్ ఎన్. గోపాల్ నాయక్, కొర్ర తండా సర్పంచ్ ఆర్. రాజేందర్, కమలాపూర్ ఉపసర్పంచ్ బి. రాములుతో పాటు రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఏ. లక్మయ్య, పాక్స్ మాజీ డైరెక్టర్ ఎల్. వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

### నిర్వాహకులు త్వరితగతిన కొనుగోళ్ళు పూర్తి చేయాలి

### -- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల ఏప్రిల్ 29 (అక్షర కలం) రూరల్ మండలం లోని చల్ గల్, తాటిపెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా,వేగంగా కొనుగోలు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణ పరిస్థితిని ,తూకం విధానాన్ని ,17% తేమ శాతం నిర్వహణను మరియు కేంద్రల వద్ద వసతులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యంపై ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం తప్పనిసరిగా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోళ్ళు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ అధికారులకు కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన బరువు యంత్రాల నిర్వహణ, ఓవరాస్ ప్యాకెట్స్, త్రాగునీరు, షేడ్ నెట్ ల ఏర్పాటు, ధాన్యం కొనుగోళ్ళు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అలాగే వాతావరణం మార్పుల దృష్ట్యా టార్పలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డిఆర్డిఓ రఘువరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# పశుసంపద రక్షణే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపు

### ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఆదేశాలు

### మే రెండో వారంలో 'కుక్కల దత్తత' కార్యక్రమం

### మున్సిపాలిటీల్లో 'యానిమల్ బర్త్ కంట్రోల్' కేంద్రాల ఏర్పాటుకు ఆదేశం






**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

నేరుగా ఆదాయాన్ని సృష్టించే పశు సంపదను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాతిత్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పశువుల ద్వారా మనుషుల తో పాటు, పర్యావరణ సమతుల్యం కాపాడగలుగుతామని కలెక్టర్ అన్నారు . సమాజం అభివృద్ధి చెందేందుకు పశువులు ఎంతగానో ఉపయోగపడతాయని, అలాంటి పశుసంపద జాతికి చాలా ముఖ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాంసం తినే వారి సంఖ్య ఎక్కువగా ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని లైవ్ స్టాక్ నాణ్యత కూడా చాలా ముఖ్యమన్నారు. లైవ్ స్టాక్ ను మనమే నిర్వహించుకోవాలని, అయితే జిల్లాలో పశు సంతతికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మే రెండవ వారంలో జిల్లాలో పెంపుడు కుక్కల దత్తత కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పశువుల ఆసుపత్రులు, సబ్ సెంటర్లలో సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట టాయిలెట్లు నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 35 వేలకు పైగా కుక్కల జనాభా ఉండగా, ఒకే ఒక్క ఏబీసీ కేంద్రం ఉందని, ఇందుకు గాను మున్సిపాలిటీలలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు స్థలాలను చూడాలని ఆర్డీవో లను ఆదేశించడం జరిగిందని, పశుసంవర్ధక శాఖ అధికారులు సైతం ఇందుకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా పశు వైద్యశాలలో ల్యాబ్ లు, టాయిలెట్లు, సౌకర్యాల అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ను ఆదేశించారు. పశువుల ఇన్సూరెన్స్ పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ తో పాటు, విశ్రాంత డివి ఏ హెచ్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, సహాయ సంచాలకులు, డాక్టర్లు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పశుసంవర్ధక శాఖ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలను అందజేశారు.

# లివర్ క్యాన్సర్ రోగికి పునర్జన్మ

### యశోదా ఆసుపత్రిలో అత్యాధునిక 'టిఏసిఇ' చికిత్స విజయవంతం

**అక్షరకలం నల్గొండ**

ప్రాణాంతకమైన లివర్ క్యాన్సర్‌తో పోరాడుతున్న ఒక వృద్ధుడికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యాధునిక వైద్య సాంకేతికతతో కొత్త జీవితాన్ని ప్రసాదించారు. క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న రోగికి 'ట్రాన్స్ ఆర్టీరియల్ కీమోఎంబోలైజేషన్' ( టి ఏ సి ఇ) అనే మినిమల్ ఇన్వేసివ్ చికిత్సను విజయవంతంగా నిర్వహించి, క్యాన్సర్ మహమ్మారి నుండి విముక్తి కల్పించారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రి మలక్ పేట్ బ్రాంచ్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎల్. రోహిత్ రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. లివర్ క్యాన్సర్ తో బాధపడుతున్న 60 ఏళ్ల రోగి దీర్ఘకాలిక కాలేయ వ్యాధి, డయాబెటిస్, హైపర్‌టెన్షన్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. పరీక్షల్లో అతనికి హెపటోసెల్యులార్ కార్సినోమా (లివర్ క్యాన్సర్) ఉన్నట్లు నిర్ధారణ అయింది. తాను తనతోపాటు ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డా. సంకేత్ కులకర్ణి ఆధ్వర్యంలో చికిత్స అందించినట్లు తెలిపారు. ట్యూమర్‌కు రక్తాన్ని అందించే నాళాలను గుర్తించి, నేరుగా క్యాన్సర్ కణాలకే కీమోథెరపీని అందించామని పేర్కొన్నారు. ట్యూమర్‌కు రక్త సరఫరాను నిలిపివేయడం ద్వారా ఆరోగ్యకరమైన కాలేయ కణజాలానికి నష్టం కలగకుండా చికిత్స జరిగింది. రోగికి ఉన్న ఇతర అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. ఎన్. రవిశంకర్ రెడ్డి, నెఫ్రాలజిస్ట్ డా. శశి కిరణ్, ఫిజీషియన్ డా. కృష్ణ మోహన్ రెడ్డి సమన్వయంతో చికిత్స అందించినట్లు వెల్లడించారు. ఎలాంటి క్లిష్టతలు లేకుండా రోగి వేగంగా కోలుకున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం స్థిరంగా ఉండటంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. లివర్ క్యాన్సర్ ప్రారంభ దశలో లక్షణాలు చూపదు, హై రిస్క్ ఉన్న వ్యక్తులు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్య బృందం అందుబాటులో ఉండటం వల్ల క్లిష్టమైన క్యాన్సర్ కేసుల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో యశోద ఆసుపత్రి పిఆర్‌ఓ ఏ. వాసు కిరణ్ రెడ్డి, సిబ్బంది అక్రమ్, హరీష్, పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# త్వరలోనే "మంత్రి" పదవి..!

**అధిష్టానం మాట నిలబెట్టుకుంటుంది**

**సొంత తండ్రిని విమర్శించడం కవితకు తగదు**

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

రాష్ట్ర రాజకీయాల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. తన మంత్రి పదవి, ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ, ప్రస్తుత పెట్రోల్ కొరతపై ఆయన స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల నాయకత్వంలో పార్టీ బలోపేతానికి, ప్రాంతీయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని రాజగోపాల్ రెడ్డి పునరుద్ఘాటించారు. తనకు మంత్రి పదవి దక్కుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ అధిష్టానం నాకు ఇచ్చిన మాటను కచ్చితంగా నిలబెట్టుకుంటుందని పూర్తి నమ్మకం ఉందని దీమా వ్యక్తం చేశారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం మంత్రివర్గ విస్తరణ ఉంటుందని, ఆ సమయంలో తనకు అవకాశం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవిత కొత్త రాజకీయ ప్రస్థానంపై రాజగోపాల్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కుటుంబ కలహాల వల్లే ఆమె బయటకు వచ్చారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సొంత తండ్రి కేసీఆర్‌పైనే కవిత విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. తండ్రిని గౌరవించలేని వ్యక్తి, ప్రజలకు తల్లి ఎలా అవుతుంది.? అని ప్రశ్నించారు.? కవితకు లిక్కర్ కుంభకోణంలో ఇంకా క్లీన్ చిట్ రాలేదని, కేసు కోర్టులో పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. తెలంగాణను ఉద్ధరిస్తాననే ముందు, తనపై ఉన్న కేసుల సంగతి చూసుకోవాలని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీష్ రావు, కవితలకు ఉన్న గుర్తింపు కేసీఆర్ వల్లే వచ్చిందని, కుటుంబంలో ఆధిపత్య పోరు వల్లే ఆమె విడిపోయారని పేర్కొన్నారు.?రాష్ట్రంలో నెలకొన్న ఇంధన కొరతపై స్పందిస్తూ, ఇది యుద్ధ పరిస్థితుల వల్ల ఏర్పడిన తాత్కాలిక సమస్య అని ఆయన వివరించారు. అంతర్జాతీయంగా జరుగుతున్న యుద్ధాల వల్ల సహజంగానే సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతాయని, దీనిని రాజకీయ కోణంలో చూడకూడదని కోరారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నాయని.. ప్రస్తుత ప్రత్యేక పరిస్థితులను అర్థం చేసుకోవాలని సూచించారు. యుద్ధం ముగిసిన తర్వాత పరిస్థితులు మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణను చూసుకునే వాళ్ళు చాలామంది ఉన్నారు, ముందు నీ లిక్కర్ కేసుల సంగతి చూసుకో కవితా అని హితావు పలికారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

**ఎన్నికైన సభ్యులకు అభినందనలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**అక్షర కలం,(చౌటుప్పల్):**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యుల ఎన్నిక సందర్భంగా హాజరై ఎన్నికల ప్రక్రియలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. మునుగోడు ఎన్నికల ప్రక్రియలో భాగంలో కోరం పదిమంది హాజరు కావలసి ఉండగా 12 మంది హాజరయ్యారు.సభ్యుల ఎన్నికకు కోరంలో 50 ం1 సభ్యులు ఆమోదం తెలిపాల్సి ఉండగా ఎన్నికలలో నలుగురు సభ్యులకు కోరం మొత్తం మద్దతు తెలిపారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పర్వశీ గంగారం,సందగళ్ల విజయ సతీష్,బాబా షరీఫ్,షేక్ నబిబి జానీ బాబా, ల చేత ప్రమాణం చేయించారు.కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నియామక పత్రాలు అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి చౌటుప్పల్ మోడల్ మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని అభివృద్ధి విషయంలో



తనతో ఎప్పటికప్పుడు చర్చించవచ్చని,పూర్తిగా వెనుకబడిన వార్డులకు ప్రాముఖ్యతనిస్తూ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ కుమార్,కౌన్సిలర్లు, తదితరులు,పాల్గొన్నారు.

# కాగితాలపై 'అస్త్రం'... క్షేత్రస్థాయిలో 'నిర్లక్ష్యం'.!

**నల్లగొండ సదస్సులో కమిషనర్ల హితబోధ..**

**అమలులో మాత్రం పాత పద్ధతులే.!**

**సెక్షన్ 4(1)(బి)కి చెల్లుచీటీ**

**డిజిటలైజేషన్.... ఒక మరీచిక**

**ముందుగా వెల్లడించాల్సిన వివరాలు కూడా గోప్యం**

**ఏళ్ల తరబడి అప్పీళ్ల పెండింగ్..**

**సామాన్యుడికి అందని న్యాయం**

**భయం లేదు.. బాధ్యత లేదు**

**చట్ట ఉల్లంఘనులపై కఠిన చర్యలు లేకపోవడమే అధికారుల ధీమాకు కారణమా.?**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**






సమాచార హక్కు చట్టం -2005 ( ఆర్ టి ఐ ) సామాన్యుడి చేతిలో ఒక శక్తివంతమైన ఆయుధం. కానీ దురదృష్టవశాత్తూ ఈ ఆయుధం ప్రభుత్వ కార్యాలయాల బీరువాల్లో, ఫైళ్ల గుట్టల కింద నలిగిపోతోందని సాధారణ పౌరులు, పలువురు సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నల్లగొండలో ఐదుగురు రాష్ట్ర సమాచార కమిషనర్ల సమక్షంలో జరిగిన అవగాహన సదస్సు మరోసారి వ్యవస్థలోని లోపాలను, అధికారుల ఉదాసీనతను ఎత్తిచూపిందని ఆరోపిస్తున్నారు.అయితే పారదర్శకత అనేది కేవలం వేదికల మీద ఇచ్చే ఉపన్యాసాలకే పరిమితమా? లేక సామాన్యుడికి చేరే సమాచారంలోనూ ఉంటుందా? అన్నది ఇప్పుడు మిగిలిన ప్రశ్న.

**ఆశయం గొప్పది.. ఆచరణ శూన్యం.!**

నల్లగొండలో నిర్వహించిన ఈ సదస్సులో ప్రజా సమాచార అధికారులు ( పిఐఓ లు ), అప్పీలేట్ అధికారులకు చట్టంపై అవగాహన కల్పించారు. అప్లికేషన్‌ల పరిశీలన, కాలపరిమితి పాటించడం, పారదర్శకతపై కమిషనర్లు దిశానిర్దేశం చేశారు. అయితే, ఇలాంటి సదస్సులు ఏటా జరుగుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి "ఏనుగు పాదం"లా మందకొడిగానే సాగుతోంది. అధికారుల్లో జవాబుదారీతనం పెరగనంత కాలం ఇలాంటి సదస్సులు కేవలం ఒక విధి నిర్వహణగానే మిగిలిపోతాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారులు 'నో' అంటే 'నో'...**

2005లో వచ్చిన ఈ చట్టం దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి. కానీ నేటికీ అనేక ప్రభుత్వ శాఖలు సమాచారం ఇవ్వడాన్ని ఒక 'అదనపు భారంగా' భావిస్తున్నాయి. నెలల తరబడి అప్లికేషన్లను పెండింగ్‌లో ఉంచడం. సమాచారం ఇవ్వకూడదనే ఉద్దేశంతో కొర్రీలు పెట్టడం. చట్టాన్ని ఉల్లంఘించే అధికారులపై కఠిన చర్యలు లేకపోవడం వల్ల నిర్లక్ష్యం వేళ్లూనుకుపోయిందనే ఆరోపణలు వస్తున్నాయి.

**కుంటుతున్న అప్పీలేట్ వ్యవస్థ...**

సమాచారం అడిగితే రాదు.. పోనీ అప్పీలు చేద్దామంటే అక్కడ 'పెండింగ్' భూతం దర్శనమిస్తుంది. అప్పీలేట్ అధికారుల సంఖ్య తక్కువగా ఉండటం, కేసులు ఏళ్ల తరబడి సాగదీయడం వల్ల సామాన్యుడు విసిగిపోతున్నాడు. "సమాచారం ఆలస్యం కావడం అంటే.. సమాచారాన్ని నిరాకరించడమే" అనే సూత్రాన్ని అధికారులు విస్మరిస్తున్నారు.

**మార్పు ఎక్కడ మొదలవ్వాలి.?**

సమాచార హక్కు చట్టం -2005 కేవలం కాగితాలపై కాకుండా ప్రజల చేతిలో నిజమైన ఆయుధంగా మారాలంటే మార్పులు అనివార్యం. డిజిటలైజేషన్.. ప్రతి శాఖ తన వద్ద ఉన్న సమాచారాన్ని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ముందే వెబ్‌సైట్లలో ఉంచాలి. బాధ్యతాయుత స్పందన.. అధికారులలో ఆర్టిఐ అంటే భయం కాదు, బాధ్యత కలగాలి. ప్రజా చైతన్యం.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తమ హక్కుల గురించి అవగాహన కల్పించాలి. నల్లగొండ సదస్సు ఒక మంచి ముందడుగు. కానీ అధికారులు తమ వైఖరి మార్చుకోనంత కాలం, వ్యవస్థ వేగవంతం కానంత కాలం ఆర్టిఐ ఒక 'కాగితపు పులి'గానే మిగిలిపోతుంది. పారదర్శకత అనేది మాటల్లో కాదు, సామాన్యుడికి అందే సమాధానంలో ఉండాలి.

# నల్గొండకు "ఇందిరమ్మ" వరం

**మూడేళ్లలో 10 వేల ఇళ్ల నిర్మాణం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల ఆర్థిక సాయం**

**జర్నలిస్టుల ఇళ్లపై సానుకూల నిర్ణయం**

**రైతులు ఓపిక పట్టాలని విజ్ఞప్తి**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**





రానున్న మూడేళ్లలో 10 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేశామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. బుధవారం ఆయన నల్లగొండ పట్టణం 41వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించుకున్న ఇంటిని ఇంటి యజమానులు శ్రీనివాసరావు,పద్మ దంపతుల చే గృహప్రవేశం చేయించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వచ్చే మూడు సంవత్సరాల్లో పదివేల మందికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా తెలంగాణలో ప్రభుత్వం ఒక్కో గృహానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తుండటం విశేషమన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేవలం రూ.1.70 లక్షల వరకు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు.నల్గొండ పట్టణంలో ఇప్పటికే సుమారు 700 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని, ఎల్ 2, ఎల్ 3 కేటగిరీలకు సంబంధించిన సమస్యలను క్యాబినెట్‌లో చర్చించి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. నల్గొండ నియోజకవర్గానికి 10000 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. ఇంకా అవసరమైతే అదనంగా 5000 ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. పట్టణములో దేవరకొండ రోడ్డు, నార్కట్‌పల్లి రోడ్డు, తిప్పర్తి రోడ్డు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలిస్తున్నామని, అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత ఇందిరమ్మ కాలనీ నిర్మాణం చేపడతామని చెప్పారు. గతంలో కలెక్టరేట్ వెనుక భాగము లో జర్నలిస్టులకు 8 ఎకరాల స్థలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో క్యాబినెట్లో పరిశీలించడం జరిగిందని, త్వరలో కలెక్టర్ తో మాట్లాడి అవసరమైతే సీఎం దృష్టికి తీసుకుపోయి జర్నలిస్టులకు ఇండ్లు కట్టించి ఇస్తామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఓపిక పాటించాలని మంత్రి సూచించారు. మిల్లర్లు తేమ శాతం అధికంగా ఉందని ఇబ్బందులు పెడుతున్న నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియ కొంత ఆలస్యమైందని, ఇప్పటికే 50 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసేలా అధికారులతో, కలెక్టర్‌తో నిరంతరం సమీక్ష చేస్తున్నామని వెల్లడించారు.అలాగే నల్గొండలో వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. మేయర్, అధికారులతో సమన్వయం చేస్తూ ట్యాంకులను నింపడం, అవసరమైన చోట బోర్లు, మోటార్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కార్పొరేటర్లు వేణుగోపాల్ రెడ్డి, మామిడి కార్తీక్, తదితరులు ఉన్నారు.

# నారాయణపురం మండల వ్యాప్తంగా రోడ్లకు మహర్దశ

**--మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో బీటీ రోడ్ల నిర్మాణం**

**అక్షరకలం చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సంస్థన్ నారాయణపురం మండల వ్యాప్తంగా 25 కిలోమీటర్ల 30 మీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి 37.35 లక్షల నిధులు మంజూరయ్యాయి.మండలంలోని సిఆర్ఆర్ నిధుల పరిధిలో 13 రోడ్లు మంజూరయ్యాయి.ఇందులో భాగంగా పలివెల నుండి రెండు కిలోమీటర్ల 200 మీటర్లు ఎర్రగుంట వరకు, గుజ్జ నుండి సల్మేడ,డాకు తండా నుండి కేలోతు తండా,ఆర్ అండ్ బి రోడ్డు నుండి కురుమ గూడెం,ఎర్రగుంట నుండి కొత్తగూడెం వయా చిట్టన్న బావి,కడీల బావి తండా నుండి ఐదుదొనల తండా,వావిళ్ల పెల్లి నుండి గట్టుప్పల్,చిమిర్యాల నుండి కోతుల పురం,పుట్టపాక నుండి వెల్మకన్నె,అల్లందేవి చెరువు నుండి నాగవారిగూడెం,శేరిగూడెం నుండి నాగవారిగూడెం,ఆర్ అండ్ బి రోడ్ నుండి కొత్తగూడెం,రోడ్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి నారాయణపురం మండలం ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో అసంపూర్తిగా ఉన్న అన్ని రోడ్లను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో పూర్తవుతాయని అన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ధాన్యం తడవకుండా జాగ్రత్తలు అవసరం

**అధికారులకు కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం**

**ఓటరు జాబితా సవరణ లో 50 శాతం లక్ష్యాన్ని చేరుకోవాల్సిందే**

**బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు ఉండకూడదు**

**తహసీల్దార్లు నిరంతరం తనిఖీలు చేయాలి**

**సాదా బైనామా పరిష్కారానికి ఇదే చివరి అవకాశమని స్పష్టం**





ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

వర్షానికి కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. వర్ష సూచనను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని చెప్పారు. వర్షం వస్తే ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు కప్పి ఉంచాలని, అదేవిధంగా ధాన్యం కొన్న తర్వాత మిల్లులకు తీసుకువెళ్లే లారీలు, వాహనాలపై కూడా టార్పాలిన్లు కప్పి ఉంచాలని చెప్పారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దారులు, మండల స్థాయి అధికారులతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇప్పటివరకు 50 శాతానికి మించని మండలాలు గురువారంలోగా 50శాతం చేరుకోవాలన్నారు. అలాగే 50 నుండి 70 శాతం మధ్య ఉన్న మండలాలు వేగం పెంచాలని చెప్పారు. పెట్రోల్, డీజిల్ పై సమీక్షిస్తూ ఎక్కడ "నో" స్టాక్ బోర్డు పెట్టకుండా చూడాలని, తహసిల్దార్లు వారి పరిధిలోని పెట్రోల్ బంకులను తనిఖీ చేసి అనవసరంగా ఎక్కువ మొత్తంలో ఎవరు పెట్రోల్ కొనకుండా చూడాలని చెప్పారు. సాదా బైనామా దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, తహసిల్దార్ స్థాయిలో ఉన్న అన్ని దరఖాస్తులు ఆర్డీవో లాగిన్ కి రావాలని, ఆర్డీవోలు ప్రతిరోజు రెండు ,మూడు మండలాలను సమీక్షించాలని, ఈ అంశంపై త్వరలోనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సమక్షించనున్న దృష్ట్యా దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. దరఖాస్తులను పూర్తిగా చదివిన తర్వాత పరిష్కారం చేయాలని, అనవసరంగా తిరస్కరించవద్దని, రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామ దరఖాస్తుల పరిష్కారానికి ఇది చివరి అవకాశమని, పట్టాదారుకు మేలు జరిగే విధంగా తహసిల్దార్లు చూడాలని, సాదాబైనామ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ దరఖాస్తుల పురోగతిపై వివరించారు.

## పేదోళ్ల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు

-- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



అక్షర కలం,(చౌటుప్పల్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పోలోజు నరసింహ చారి, లలిత దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది. ఈ నేపథ్యంలో గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాలకవర్గం. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ పేదోళ్ల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజా పాలనాలో భాగంగా ప్రతి ఒక్క పేద కుటుంబాలకు సొంతింటి కల నిర్మాణం జరుగుతుందని తమకు ఇల్లును మంజూరు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సూర పెల్లి వెంకటేష్,కట్ల వనజ భాస్కరాచారి,సభావాత్ రఘు,ఎండి అలీమా యూసుఫ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రాచకొండ రమేష్ బాబు,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,మారగోని శంకర్ గౌడ్,పల్లె ఆనంద్ గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్,చిలువేరు అంజయ్య,తదితరులు,పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్






అక్షరకలం నల్గొండ

జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు, యువతను ఈ వ్యసనం నుంచి రక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. నల్గొండ, నార్కెట్‌పల్లి ప్రాంతాల్లో మత్తు పదార్థాల సరఫరా నెట్‌వర్క్‌ను గుర్తించి అడ్డుకోవాలని, ఇందుకోసం 'ఈవిల్ టీమ్స్' యాక్టివేట్ చేయాలని ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో 'యాంటీ డ్రగ్ కమిటీలను' ఏర్పాటు చేయడంతో పాటు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లలో అవగాహన సదస్సులు నిర్వహించాలి. జిల్లాలోని అన్ని జెడ్పీ పాఠశాలల్లో స్థానిక దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని హాస్టళ్లలో "సే నో టు డ్రగ్స్" బ్యానర్లు ఏర్పాటు చేయాలని, సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. పదో తరగతి ఫలితాలలో 98.47శాతం ఉత్తీర్ణతతో జిల్లా రాష్ట్రస్థాయిలో 10వ స్థానంలో నిలవడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను, అధికారులను అభినందించారుఉత్తీర్ణత సాధించని విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పాసైన ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్‌లో చేరేలా చర్యలు తీసుకోవాలని డిఇఓను ఆదేశించారు. వేసవి సెలవుల దృష్ట్యా పాఠశాలల్లోని కంప్యూటర్లు, ఫర్నిచర్ దొంగతనానికి గురికాకుండా స్థానిక శానిటేషన్ కమిటీలకు బాధ్యత అప్పగించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రమేష్, అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మే 2 న మెగా జాబ్ మేళా




**జిల్లాలోని 80 కంపెనీలలో 4 వేల ఖాళీలు**

**ఉమ్మడి జిల్లా నిరుద్యోగ యువత మెగా జాబ్ మెలాను సద్వినియోగం చేసుకోవాలి**

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి**

అక్షరకలం నల్గొండ



ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మే 2న నల్గొండ జిల్లా కేంద్రంలోని న్యాక్ కేంద్రం లో ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మెగా జాబ్ మేళా పై ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో సుమారు 80 కంపెనీలలో 4000ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని ,ఇంకా ఇతర ఫ్యాక్టరీల్లో ఖాళీలు ఉంటే వెంటనే సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మెగా జాబ్ మేళాకు ఎక్కువ మంది నిరుద్యోగులు హాజరయ్యేలా విస్తృత ప్రచారం చేపట్టాలని చెప్పారు. ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నుండి ప్రత్యేక సర్వీస్ బస్సులు నడపాలని చెప్పారు. ఎండ తీవ్రత దృష్ట్యా వైద్యశాఖ అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. జిల్లాలోని 7 మున్సిపాలిటీల కమిషనర్లు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించి, ఎక్కువ మంది యువత జాబ్ మేళాకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెగా జాబ్ మేళాకు వచ్చే వారికి త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి కనీస వసతులు కల్పించాలని అన్నారు. విద్యుత్ అధికారులు కార్యక్రమం జరుగుతున్నంతసేపు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని అన్నారు. ఈ మెగా జాబ్ మేళా లో ఇంటర్ నుండి పి జి వరకు చదివిన నిరుద్యోగ యువత మాన్యుఫాక్చరింగ్, బ్యాంకింగ్,డిజిటల్ మీడియా, ఫైనాన్స్, హెల్త్ కేర్, ఐ టి,బిజినెస్ సర్వీసులు,కస్టమర్ సర్వీసులు,లాజిస్టిక్,హాస్పిటాలిటీ రంగాలలో ఉద్యోగాలు పొందవచ్చున్నారు. జాబ్ మేళా కుహాజరయ్యే నిరుద్యోగ యువత జుఖశ్రీఖుఖు/ వెబ్ సైట్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ఫోన్ నంబర్ 8074487020 ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ఏ ఎస్ పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా క్రీడల అధికారి అక్బర్ అలీ, పరిశ్రమల జనరల్ మేనేజర్ సతీష్, జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, నల్గొండ, యాదాద్రి, సూర్యపేట జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను కఠినంగా అమలు చేయాలి-జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

అక్షరకలం నల్గొండ

నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశంలో కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. గతంలో గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలైన ముకుందాపురం బ్రిడ్జి, కట్టంగూరు, నల్గొండ రహదారి, చిట్యాల రైల్వే బ్రిడ్జి, సమ్మక్క సారలక్క వై-జంక్షన్ వద్ద చేపట్టిన భద్రతా చర్యలను ఆయన బుధవారం సమీక్షించారు. జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్, నేతాజీ సర్కిల్ వద్ద ఉన్న పెద్ద గుంతలను తక్షణమే పూడ్చివేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని పాఠశాలల సమీపంలో 'స్కూల్ జోన్' బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, 100 మీటర్ల పరిధిలో స్పీడ్ బ్రేకర్లు, నాగార్జునసాగర్ బీసీ హాస్టల్ వద్ద డంబుల్ స్ట్రిప్స్ వేయాలని సూచించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డీ-అడిక్షన్ సెంటర్ను 15 రోజుల్లోగా ప్రారంభించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. చిన్నారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో 'చిల్డ్రన్ పార్క్స్' ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నకిరేకల్ నరేష్ హోటల్ ప్రాంతంలో రేడియం స్టడ్స్, డంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని రవాణా శాఖను ఆదేశించారు. ?ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోదాడలో నకిలీ కాఫీ గుట్టు విప్పిన పోలీసులు

**బ్రాండెడ్ పేర్లతో మోసం.. నకిలీ కాఫీ, సిగరెట్లు పట్టివేత**

**హైదరాబాద్ నుంచి నకిలీ సరఫరా.. కోదాడలో పోలీసుల దాడులు**

అక్షరకలం కోదాడ

కోదాడ పట్టణాన్ని కేంద్రంగా చేసుకుని సాగుతున్న నకిలీ కాఫీ, సిగరెట్ రాకెట్‌ను పోలీసులు ఘాటుగా దెబ్బతీశారు. వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఈ అక్రమ వ్యాపారంపై పట్టణ పోలీసులు ఉక్కుపాదం మోపి, భారీగా నకిలీ సరుకులను మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. పట్టణ సీఐ శివశంకర్ వెల్లడించిన వివరాల ప్రకారం... హైదరాబాద్ నుంచి నకిలీ 'బ్రూ' కాఫీ ప్యాకెట్లు, సిగరెట్లు ఇతర సరుకులు తెచ్చి కోదాడతో పాటు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా విక్రయిస్తున్న ముఠా పై విశ్వసనీయత సమాచారం మేరకు పట్టణ పోలీసులు వెంటనే ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి ఆకస్మిక దాడులు నిర్వహించి పట్టణంలోని వెంకటేశ్వర నగర్ లో పట్టుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో సుమారు రూ. 3 లక్షల విలువైన నకిలీ 'బ్రూ' కాఫీ ప్యాకెట్లు, సిగరెట్ ప్యాకెట్లు మరియు ఇతర సరుకులను సీజ్ చేశారు. ఈ వ్యవహారంలో పావులూరి నారాయణమూర్తి, అనుప్ అగర్వాల్, సతీష్ ఏడిద అనే ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వారి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్లో కూడా తీసుకుని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రముఖ బ్రాండ్ల పేరుతో నకిలీ ప్యాకేజింగ్ చేసి, అమాయక వినియోగదారులను మోసం చేస్తూ భారీగా అక్రమ లాభాలు ఆర్జిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నాణ్యతలేని పదార్థాలతో తయారైన ఈ ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారే



అవకాశముందని హెచ్చరించారు. ఈ నకిలీ రాకెట్ వెనుక ఉన్న పెద్ద నెట్‌వర్క్‌ను వెలికితీయడానికి పోలీసులు లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేస్తూ, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఉత్పత్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

అక్షరకలం దేవరకొండ:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందని, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతుండటంతో ఊరువాడ సంబురం నెలకొందని దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం (మార్కెట్ యార్డ్) వద్ద నియోజకవర్గ పరిధిలోని 94 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన ?94,10,904 విలువ గల చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు.



# రంగారెడ్డి జీల్లాలో ఘనంగా జరిగిన టిజేఎస్ పార్టీ 8వ ఆవిర్భావ దినోత్సవం :



హైదరాబాద్ : ఏప్రిల్ 29, ( అక్షర కలం న్యూస్ ):

తెలంగాణ జన సమితి పార్టీ 8 వ ఆవిర్భావ దినోత్సవాన్ని రంగారెడ్డి జిల్లా కేంద్రం సరూర్ నగర్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో రంగారెడ్డి జీల్లా అధ్యక్షుడు దారసత్యం ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దారసత్యం మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, కోసం ప్రొఫెసర్ కోదండరాం గారి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధార సత్యం తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ ఎల్బీనగర్ ఇంచార్జి రంగారెడ్డి విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరాల ప్రశాంత్ జిల్లా ఉపాధ్యక్షులు పగడాల రమణ విద్యార్థి జన సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఏటెల్లి శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ జిల్లాలో 93.93% ఉత్తీర్ణత.

గద్వాల్ అక్షర కలం



పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 93.93% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 29వ స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 8037 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో బాలురు 3,548 మంది, బాలికలు 4001 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. బాలికలు 95.49 శాతం, బాలురు 92.23%తో ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. పదవ తరగతి మార్చి 2026 పరీక్షల ఫలితాలను అభ్యర్థులు నిర్దేశిత వెబ్సైట్లో ఇంటర్నెట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. ఉత్తీర్ణత సాధించిన జిల్లా విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలోనే మందంజలో ఉండేలా సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు.

# భక్తిభావంతోనే మానసిక ప్రశాంతత: ఎమ్మెల్యే బాలు నాయక్




అక్షరకలం దేవరకొండ

దైవచింతన ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని, భక్తి మార్గంలో నడిచి ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం చందంపేట మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ కనకదుర్గా అమ్మవారి ఆలయ భూమిపూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆ తల్లి ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జర్పుల బధ్య నాయక్, గ్రామ సర్పంచ్ సాదిక్, మండల నాయకులు దొండేటి మల్లారెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# భువనగిరి జర్నలిస్టు తెలిదేవర భానుమూర్తి ఇకలేరు

యాదాద్రి భువనగిరి అక్షర కలం

కవి, రచయిత, ప్రముఖ పాత్రికేయుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలిదశ ఉద్యమకారులు, యాదాద్రి భువనగిరి జిల్లా కు చెందిన తెలిదేవర భానుమూర్తి బుధవారం ఉదయం హైదరాబాద్ లో కన్నుమూశారు. ఆయన గత కొంత కాలంగా అరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. హైదరాబాద్ లో ఒక కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. 1969 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేసిన భానుమూర్తి ని అప్పటి సర్కార్ అరెస్టు చేసి జైలుకు పంపారు. కొన్నాళ్ళు జైలు జీవితం గడిపిన భానుమూర్తి, జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత హైదరాబాద్ లో పలు పత్రికల్లో పాత్రికేయులుగా కొనసాగుతూ పూర్తి కాలం హైదరాబాద్ లోనే స్థిరపడ్డారు. తెలంగాణ మాండలికంలో తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ భువనగిరి జర్నలిస్టులు నివాళులు అర్పించారు.



# విద్యార్థులు బాధ్యత గల పౌరులుగా ఎదగాలి

## వ్యసనాలకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

గద్వాల్ అక్షర కలం





విద్యార్థులు టీనేజ్ లొ కలిగే ఆకర్షణల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవగాహనతో ముందుకెళ్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం గోనుపాడులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు బాలల భద్రత, రక్షణ, దత్తత, ఆఫ్టర్ కేర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత క్షణికావేశంలో దారి తప్పితే వారి జీవితం మొత్తం అంధకారం అవుతుందన్నారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటే మంచి పౌరులుగా ఎదగవచ్చన్నారు. గత రెండేళ్లుగా జోగులాంబ గద్వాల జిల్లాలో పోక్సో కేసులు పెరుగుతున్నాయని, చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు వృత్తి విద్య కోర్సులను అవగాహనతో నేర్చుకుంటే ఉద్యోగాలే కాకుండా ఇతర వృత్తుల్లోనూ రాణించవచ్చన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతి ఒక్కరికి రాకపోయినా నిరుద్యోగులు ప్రైవేట్ రంగంలోనూ రాణించేందుకు ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలను కల్పిస్తోందన్నారు. గద్వాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ప్రారంభించడం జరిగిందని, విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు కేరీరును మలుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం డ్రగ్స్ నివారణ పై, పిల్లల భద్రతపై ముద్రించిన పలు గోడ పత్రికలను కలెక్టర్, ఇతర అధికారులు విడుదల చేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు మాట్లాడారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రదీప్ విద్యార్థులకు డ్రగ్స్, ఇతర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సునంద, కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్, బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఇతర తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో తాటికోల్ జెడ్పీహెచ్ఎస్ ప్రభంజనం

అక్షరకలం దేవరకొండ




ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో దేవరకొండ మండలంలోని తాటికోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అద్భుత విజయాన్ని నమోదు చేసింది. పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన 41 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించి, 100 శాతం ఫలితాలను కైవసం చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీ బక్కయ్య హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో తమ ప్రతిభను చాటారు. జి. దయమణి 541 మార్కులు, బి. కీర్తన: 539 మార్కులు, ఎ. దీప్తి 522 మార్కులు, సిహెచ్. కిరణ్ 512 మార్కులు, పి. తరణి 491, ఎస్. అమితేష్ 491,టి. సిరిచందన 486 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాణించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయం సాధించిన విద్యార్థులను హెడ్ మాస్టర్ బక్కయ్య , పాఠశాల సిబ్బంది మరియు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు.

# మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం పై ఉక్కు పాదం మోపాలి

## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంశ్ యాదవ్

యాదాద్రి భువనగిరి అక్షర కలం



మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో ఎన్ సీ ఓ ఆర్ డీ (నార్కోటిక్స్ కోఆర్డినేషన్) సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ అక్షాంక్ యాదవ్ , అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్‌కు సంబంధించిన అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ కళాశాలలు మరియు క్రీడా పోటీల వద్ద ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. విద్యార్థులను దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉంచేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ మరియు వార్డు స్థాయిలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ కమిటీలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, వాటి కార్యకలాపాలను క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అలాగే ఇంటర్మీడియట్ కళాశాలల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించి, దాని ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక నష్టాలను వివరించాలని ఆదేశించారు. అదే విధంగా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ డ్రగ్స్ సరఫరా, నిల్వ మరియు వినియోగంపై కఠిన తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో పనిచేసి డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ యాదవ్ మాట్లాడుతూ కాలేజీ,ఫ్యాక్టరీ, గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు పడకుండా చూడాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంపు ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపర్నెంట్ విష్ణుమూర్తి, డీఈవో సత్యనారాయణ, జిల్లా రవాణాశాఖ అధికారి సాయి కృష్ణ, జిల్లా వైద్యాధికారి మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాలలో జయ ప్రభంజనం




అక్షరకలం కోదాడ


పదో తరగతి ఫలితాలలో కోదాడ లోని జయ పాఠశాల నుండి 149 మంది విద్యార్థులలో 570 పైగా 10 మంది 560 పైగా 24 మంది 550 పైగా 48 మంది విద్యార్థులు 500కు పైగా 124 మంది విద్యార్థులు ప్రతిభను చాటారని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. బుధవారం మాట్లాడుతూ పాఠశాల నుండి 10వ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 149 మంది విద్యార్థులలో 149 మంది పాసైనారు. వీరిలో టి.శ్రీజరెడ్డి 593 మార్కులతో మొదటి స్థానం ఎస్. హీరాతస్వీర్ 588 మార్కులతో రెండవ స్థానం, ఎమ్. త్రినయని 579 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు. ప్రతిభను కనబరచిన విద్యార్థినీ విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, సహకారం అందించిన తల్లిదండ్రులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు బింగి.జ్యోతి, జెల్లాపద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు పాల్గొన్నారు.

# నిడమానూరు సాంఘిక సంక్షేమ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ....

## 100% విద్యార్థుల ఉత్తీర్ణత...

## విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ ఉషారాణి...

అక్షర కలం నిడమనూరు మండలం:--




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల నిడమనూరు నందు పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో 78 మంది విద్యార్థులకు గాను 78 మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి తెలిపారు .అనంతరం మాట్లాడుతూ ఈ విజయానికి విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శనం ప్రధాన కారణమని , అదేవిధంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు అధికారులకు పాఠశాల ప్రిన్సిపల్ గ్రా. ఉషా రాణి అభినందనలు తెలియజేశారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు అత్యధిక మార్కులు సాధించిన మొదటి ఐదు మంది విద్యార్థులుగ్రా. చిన్మయి 559/600 , వీ. అమృత 558/600 ,గ్రా. కీర్తన :556/600 ,ఖ. వర్షిని 554/600 ,నాఖ.జువేరియా542/600 మార్కులు సాధించిన విద్యార్థులు.


# పదవ తరగతి ఫలితాల్లో అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..

బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కొండాపూర్ మండలం మల్కాపూర్ చౌరస్తాకు సమీపంలో గల అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయం సాధించారు. పాఠశాలకు చెందిన సైదా రిదా ఇరామ్ 593 మార్కులు, పుచకల అక్షిత 592 మార్కులు, స్టెల్లా 592 మార్కులతో టాపర్ గా నిలిచారు. మెజారిటీ విద్యార్థులు అత్యున్నత మార్కులతో ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రాజయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. క్రమశిక్షణతో కూడిన బోధనా ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణ మరియు విద్యార్థుల కఠోర శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ఇదే విదంగా కొనసాగిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాల యజమాన్యం కృషి చేస్తుందని తెలిపారు.



# పదవ తరగతి ఫలితాల్లో మరికల్ బాలుర పాఠశాల విద్యార్థులు రికార్డు సాధన ;




**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,29)**

నారాయణపేట జిల్లా, మరికల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్.పి.ఎచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రకటిత పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత విజయం సాధించారు. పాఠశాలలోని టాప్ ర్యాంకర్లు ఉన్నత మార్కులతో జిల్లా వ్యాప్తంగా సత్తా చాటుకున్నారు. పాఠశాలలో 100% పాస్ పర్సెంటేజ్ సాధించిన ఈ ఫలితాల్లో జే.కృష్ణవేణి 573/600 మార్కులతో మొదటి స్థానం సంపాదించింది. సాయి తేజస్విని 542/600, సాయి ప్రణీత్ 540/600 మార్కులు పొంది రెండో, మూడో స్థానాల్లో నిలిచారు. మిగతా విద్యార్థులు కూడా 90% పైన మార్కులతో గొప్ప ప్రదర్శన చేశారు. పీఎం శ్రీ (ప్రధాన మంత్రి శ్రీ) స్కూల్‌గా గుర్తింపు పొందిన ఈ పాఠశాల, మరికల్ మండలంలో గుణవత్తా విద్యను అందించడంలో పురోగమిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి ఫలితాల్లో టాప్ పొజిషన్లు సాధిస్తున్న ఈ స్కూల్, ఈసారి కూడా తన గుర్తింపును మళ్లీ నిరూపించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్ నాగరత్నమ్మ మాట్లాడుతూ, "మా విద్యార్థుల విజయం మా ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారానికి చాటిపెట్టినది. వారిని ఇంకా ఎదగాలని, ఉన్నత విద్యలో కూడా విజయవంతులు కావాలని ఆకాంక్షిస్తున్నాము" అని అన్నారు. ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు అభినందాలు తెలిపి, భవిష్యత్‌కు శుభాకాంక్షలు చెప్పారు. మరికల్ ప్రాంతీయంగా ఈ విజయం సంతసం కలిగించడంతో పాటు, స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు కూడా పాఠశాలను అభినందించారు. ఈ ఫలితాలు మరికల్ మండలంలో విద్యా మాంద్యానికి ఒక మైలురాయిగా నిలిచాయి.

# శ్రీవాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు ;

**(అక్షర కలం , నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,29)**




మరికల్, ఏప్రిల్ 29: తెలంగాణలోని మరికల్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీవాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన 10వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రదర్శన పొంది ప్రభంజనం సృష్టించారు. ఈ పాఠశాలలోని విద్యార్థులు అందరూ 100% ఉత్తీర్ణత సాధించడంతో పాటు, అనేక మంది ఉత్తమ మార్కులతో రాష్ట్రవ్యాప్తంగా గమనం చూపారు. పాఠశాలలోని మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థిని కృష్ణవేణి 583/600 మార్కులతో (97.16%) గొప్ప రికార్డు సృష్టించింది. ఆమె తర్వాత శ్రీ చరణ్య 553/600 (92.16%), సి.నిహారిక 516/600 (86%), టీ.మానస 513/600 (85.5%), జే.లిఖిత 465/600 (77.5%), ఏ.గౌతమి 445/600 (74.16%), ఏ.అనూష 417/600 (69.5%) మార్కులు సాధించారు. ఈ విద్యార్థులు తమ సబ్జెక్టుల్లో అసాధారణ ప్రదర్శన చేసి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల అభిమానాన్ని పొందారు. ఈ సాఫల్యం వెనుక పాఠశాల కారస్పాండెంట్ పూర్ణిమ వేముల వెంకటేశ్వర్లు శర్మ మరియు ప్రధానోపాధ్యాయురాలు జీ.వినతమ్మ నాయకత్వంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల కష్టపడిన ప్రయత్నాలు, శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయి. "మా పాఠశాల విద్యార్థులు కషివి చేసి, డిసిప్లిన్‌తో చదువుకుని ఈ ఫలితాలు సాధించారు. 100% ఉత్తీర్ణతతో మా పాఠశాల పేరు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది" అని కారస్పాండెంట్ శర్మ తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు జీ.వినతమ్మ మాట్లాడుతూ, "ఈ విద్యార్థులు మా పాఠశాల గర్వకారణం. వారిని అభినందిస్తూ, భవిష్యత్‌లో ఇంకా ఎదుగుదలకు ఆశీర్వదిస్తున్నాము" అని అన్నారు. పాఠశాలలో ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు, సర్టిఫికెట్లు ప్రదానం చేసినట్లు తెలిపారు. మరికల్ మండలంలో ఈ పాఠశాల ఎప్పటి నుంచో ఉత్తమ విద్యా సంస్థగా పేరుగాంచింది. ఈ ఫలితాలు స్థానిక ప్రజల్లో ఉత్సాహాన్ని, ప్రేరణను రేకెత్తిస్తున్నాయి. తల్లిదండ్రులు, స్థానికులు పాఠశాల నిర్వాహకులను అభినందించారు.

# పదవ తరగతి పరీక్షల్లో మహిళలే ప్రతిమ స్థానం....

**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 29(అక్షర కలం):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో చిన్న ఘనపూర్, రంగంపేట్, కొల్చారం, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానాన్ని మహిళలు దక్కించుకున్నారు. చిన్న ఘనాపూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థిని బి పవిత్ర (573), డి ప్రేమ్ జీత్ (538), వి కీర్తన (536), ఎం విగ్నేష్ (515), ఎం వికాస్ (500) మార్కులు సాధించి చిన్న ఘనాపూర్ పాఠశాలకు మంచి పేరు తెచ్చారని చిన్న ఘనపూర్ గ్రామ నివాసులు తెలిపారు.

# నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామ మాజీ ఎంపిటిసి చెలిమెల్ల ఓజల్ ని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 29:**

నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి చెలిమెల్ల ఓజల్ ఇటీవల సర్జరీ చేయించుకున్న విషయం తెలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వంగ రాజేశ్వర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఓజల్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. వైద్యుల సూచనలు పాటిస్తూ విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రజలకు సేవ చేసిన నాయకులు ఆరోగ్యంగా ఉండటం ఎంతో ముఖ్యమని, ఏ సమయంలోనైనా తాను అండగా ఉంటానని వంగ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29:**







నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు మండలం బావురావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, అర్హత కలిగి ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రహదారుల విస్తరణలో భాగంగా బావురావుపేట గ్రామం నుండి కత్తెరసాల వరకు 5 కోట్ల రూపాయలు, బావురావుపేట నుండి కాచనపల్లి వరకు 3 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రహదారులు, మురుగు కాలువల అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు 26 కోట్ల రూపాయల నష్టపరిహారం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బోర్ వెల్ ల ఏర్పాటు ద్వారా నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూరు నియోజకవర్గ పరిధిలో 300 బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. చెన్నూరు పరిధిలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో దాదాపు 5 వేల 500 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, ఈ విడతలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ పనులకు దశలవారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడత కార్యక్రమాన్ని జూన్ మాసంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించి, వారి హక్కులను రక్షించేందుకు కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా జర్మన్ భాషను నేర్పించి ఉద్యోగ కల్పన దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకుముందు చెన్నూరు మండల కేంద్రంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, తహశీల్దార్లు రాఘవేంద్రరావు, వనజ రెడ్డి లతో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి చెన్నూరు మండల కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుధ్యం, సేవలపై ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

## వీడియో కాన్ఫరెన్స్‌లో కీలక ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ పరిధిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాలకు సంబంధిత అన్ని శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నుండి సబ్ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మిషన్ భగీరథ, హౌసింగ్, విద్యుత్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు.జిల్లాలోని అన్ని రూట్లలో పరిధి ప్రారంభం, ముగింపు బోర్డులను స్పష్టంగా కనిపించేలా 15 రోజుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు.డివిజన్ వారీగా తాగునీటి సరఫరా పరిస్థితిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్‌ను అడిగి తెలుసుకున్న కలెక్టర్, బల్క్ సప్లై, పంపింగ్ సమస్యలు, ఇంట్రా మరియు గ్రిడ్ వివరాలపై సమీక్షించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు 1916 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.వేసవి కాలంలో విద్యుత్ అంతరాయం లేకుండా ఫీడర్ వారీగా పర్యవేక్షణ చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.సాదా బైనామా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి విచారణ పూర్తి చేసి త్వరితగతిన పరిష్కరించాలని, ఫిజికల్ ఫైల్స్‌ను ప్రాపర్ గా పంపించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. సాధారణ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంలో ఎటువంటి జాప్యం ఉండకూడదన్నారు.ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫ్యామిలీ మెంబర్స్, జనన, మరణ ధృవపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీల నిధుల వినియోగంపై ఆడిట్ నిర్వహించాలని సూచించారు.ప్రధాన రహదారుల పక్కన చెత్త పేరుకుపోవడం, ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి అధికారి వారానికి కనీసం రెండు సార్లు ప్రభుత్వ విద్యాసంస్థలు, వసతి గృహాలను సందర్శించి తనిఖీలు నిర్వహించాలని, అవసరమైన మరమ్మతులు, పెయింటింగ్ వంటి పనులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు చొరవ తీసుకుంటే మండల అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై డివిజన్ వారీగా సమీక్షించి, లబ్ధిదారులను త్వరగా నిర్మాణం పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్, హౌసింగ్ పీడీ చలపతిరావు, విద్యుత్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం లో నిరుపేదలకు పక్క ఇల్లు

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదోడి రాజ్యం

## కన్నుల పండుగ గా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంబోత్సవం

## ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 29:**



ప్రజా ప్రభుత్వంలోనే పేదోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమైందనీ, కాంగ్రెస్ అంటేనే పేదోడి రాజ్యం అని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండలం ఎల్లయ్యపల్లీ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన మాసం లక్ష్మి,స్వామి ఇంటిని కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారన్నారు. సొంతింటి కళ నెరవేరిన లబ్ధిదారులు అయినా మాసం లక్ష్మి, స్వామి మాట్లాడుతూ వారి సొంతంటి కళ నెరవేర్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీకృష్ణ , ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. అంతేకాకుండా ఏఎంసి చైర్మన్ మహేందర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే కూడా రెండో విడుతలో పక్క ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చి తిరుతమని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వినోద్, మహేందర్ రెడ్డి, అశోక్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడుత జయంత్, మాసం శేషు, ఉడుత ప్రశాంత్, వేణు, మరియు వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరుశురాం గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టపర్తి చందు మరియు కాంగ్రెస్ నాయకులు అశోక్, నవీన్, సాగర్, సంజీవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్ష..బిక్ష కు నెలవు మన సిద్దిపేట

## హనుమాన్ మాలధారణ స్వాముల సిద్ధి సంకల్పం సఫలం కావాలి

## హనుమాన్ స్మరణ నిత్యం వెల్లి విరియాలి

## దేవాలయం లో స్వాముల 21రోజుల బిక్ష కు శాశ్వత విరాళం గా ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు

## ఆలయ నిర్వాహకులకు అందజేసిన హరీష్ రావు

## సిద్దిపేట గణేష్ నగర్ హనుమాన్ దేవాలయం లో స్వాములతో కలిసి బిక్ష లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 29:**

సిద్దిపేట గణేష్ నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ స్వాముల తో కలసి బిక్షా కార్యక్రమం లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయం లిప్ స్వామి ని దర్శించుకున్నారు హనుమాన్ దీక్ష బిక్ష కు నెలవు మన సిద్దిపేట అని సిద్దిపేట లోనే తొలి హనుమాన్ దీక్ష ప్రారంభం అయిందని చెప్పారు. ఆ స్ఫూర్తి తో బిక్షా కార్యక్రమం కూడా ఇక్కడే ప్రారంభం కావడం గొప్ప విషయం.అది హనుమాన్ సంకల్పమన్నారు.హనుమాన్ మాలధారణ స్వాముల సిద్ది సంకల్పం సఫలం కావాలని ప్రార్థించారు.హనుమాన్ స్మరణ నిత్యం వెల్లి విరియాలన్నారు.దేవాలయం లో స్వాములకు 21రోజుల పాటు బిక్ష కు శాశ్వత విరాళం గా ప్రతి సంవత్సరం లక్ష రూపాయల అందజేస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులకు లక్ష రూపాయలు అందజేశారు.

# 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో మార్గదర్శిని హై స్కూల్ విద్యార్థుల జయ కేతనం.



**అక్షరకలం / ఇల్లందు.**

నేడు విడుదలైన 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఇల్లందు ప్రముఖ ఇంగ్లీష్ మీడియం మార్గదర్శిని హై స్కూల్ నుండి జి.రిషిత 600 మార్కులకుగాను 574 మార్కులు సాధించి పట్టణంలో అగ్రగామిగా నిలిచిందని ప్రిన్సిపాల్ అరవపల్లి రాధాకృష్ణ తెలిపారు. ఉత్తీర్ణులైన వారిలో 30 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించారని, ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు, డైరెక్టర్స్ యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందము విద్యార్థులకు తమ అభినందనలు తెలియచేశారు.

# నర్సింగ్ వృత్తి పవిత్రమైనది... డా,, తుకారాం. రాథోడ్,



**అక్షర కలం / భద్రాచలం**

నర్సింగ్ వృత్తిపవిత్రమైంది. బాధ్యతతోనిర్వర్తించాలి.డా,,తుకారాం రాథోడ్ డిఎం అండ్ హెచ్వో భద్రాద్రికొత్తగూడెంజిల్లాభద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన విద్యార్థినులకు ఫేర్వెల్ ఫంక్షన్ మరియు ఏడో వ సెమిస్టర్ విద్యార్థులకు 'థ్యాంక్స్ గివింగ్'కార్యక్రమంనిర్వహించినారు.ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా,,తుకారాం.రాథోడ్, పాల్గొని మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని,అంకిత భావం,బాధ్యతతో నిర్వహించాలని అన్నారు.ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని ఆయన తెలియజేశారు. క్యాంపస్ సెలక్షన్స్లో ఎంపికైన యాభై నాలుగు మంది విద్యార్థులనుఆయనఅభినందించినారు.ఈ సందర్భంగా మారుతి నర్సింగ్ కళాశాలకరస్పాండెంట్ డా,,ఎస్.ఎల్.కాంతారావుమాట్లాతూ బిఎస్సీ (నర్సింగ్) కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించి,యాభై నాలుగు మందివిద్యార్థులకుఉద్యోగఅవకాశాలు కల్పించామని,కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ నందు పదమూడు మందివిద్యార్థులుఉద్యోగాలకుఎంపికైనారు.మరియు ప్రాచి గ్లోబల్ హాస్పిటల్ హైదరాబాద్ లో పదహారు మంది విద్యార్థులు, ప్రతిమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ఇరవైఐదుమందివిద్యార్థినులుఉద్యోగాలకుఎంపికైనట్లుతెలిపినారు.అనంతరంఉద్యోగాలకు ఎంపికైన నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మేము మారుమూల గిరిజన ప్రాంతంలోని అతి నిరుపేద కుటుంబాల నుండి వచ్చి నర్సింగ్ విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా॥ఎస్.ఎల్.కాంతారావు గారికి, కళాశాల యాజమాన్యానికి, కిమ్స్ హాస్పిటల్, ప్రాచి గ్లోబల్ హాస్పిటల్, ప్రతిమ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపినారు.ఈ డా,,ఎస్.ఎల్.కాంతారావు,డా,,బి.సుబ్బరాజు,డా,,ఎస్ఎన్.వి.రామారావు,డా,,యం.వి.కోటిరెడ్డి,డా,,ఎ.మోహన్,డా,, ఎ.రమేష్ చంద్ర,టి.సిద్దులు,గోళ్ళ.భూపతిరావు,జి.రాజారెడ్డి,పల్లంటి.దేశప్ప,వి.కామేశ్వరరావు,మారుతి నర్సింగ్ కళాశాలవిద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మే ఒక్కటి న జరిగే బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి.


**బిఆర్ఎస్ మండల నాయకులు ఆకోజు.సునీల్ కుమార్,**



**అక్షర కలం / భద్రాచలం**

భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ సమావేశం మే ఒక్కటో వ తేదీ నాడు దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరంగ్రామంలోజరగుతుందనిఈసమావేశానికిమాజీమంత్రివర్యులుపువ్వాడ.అజయ్ కుమార్,పినపాక మాజీశాసనసభ్యులురేగా.కాంతారావు,భద్రాచలం నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ గారు,మానే.రామకృష్ణ,హాజరవుతారుభద్రాచలంమండలపార్టీనాయకులుకార్యకర్తలుఅధికసంఖ్యలోపాల్గొని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ భద్రాచలం మండలపార్టీనాయకులు ఆకోజు.సునిల్ కుమార్,ఒకప్రకటనలో కోరారు.. రానున్న పరిషత్ ఎన్నికల్లో పార్టీ ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నాలుగు వందల ఇరవై హామీలఅమలుకైప్రభుత్వవిధానాలపైపోరాడేందుకుజరిగేఈవిస్తృతస్థాయి సమావేశంలో మండల పార్టీ నాయకులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ ద్వారా కొత్త మార్కెట్లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి ఉదయం తొమ్మిది గంటలకు ర్యాలీ ప్రారంభం అవుతుంది అధిసంఖ్యలో పార్టీ అభిమానులు.కార్యకర్తలు.నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# గిరిజన సంక్షేమ శాఖ గురుకులం విద్యార్థుల ప్రభంజనం.. ఐటిడిఎ. పిఓ. బి.రాహుల్,



**అక్షర కలం / భద్రాచలం**

గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఖమ్మం రీజియన్ లోనడపబడుతున్న పాఠశాలల విద్యార్థిని,విద్యార్థుల యొక్క పదవ తరగతి పరీక్ష ఫలితాలు నేడు విడుదల అయ్యాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం రీజియన్ లోని టి టి డబ్ల్యు యు ఆర్ జె సి భద్రాచలం,సుదిమళ్ళ,మణుగూరు,అన్నపురెడ్డిపల్లి,కొ త్తగూడెం,వైరా కళాశాలలో నాలుగు వందల నలభై ఆరు మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగానాలుగువందలముప్పై.నాలుగుమందిపాసయ్యారని,పన్నెండు.మంది ఫెయిలయ్యారని, వంద శాతం వచ్చిందని,టి టి డబ్ల్యు యు ఆర్ జె సి దమ్మపేట,కే ఎస్ డి సైట్, గుండాల,ఎస్ఓఈ ఖమ్మం,టి టి డబ్ల్యు యు ఆర్ జె సి సింగరేణి, తిరుమలయపాలెం కళాశాలలో బాలురు నాలుగువందలపదమూడు మంది పరీక్షలు రాయగా నాలుగు వందలపదకొండుమందిపాసయ్యారని,ఇద్దరు ఇద్దరు ఫెయిల్అయ్యారని, వంద శాతం పర్సంటేజ్ వచ్చిందని,గ్రాండ్ టోటల్ బాలురు బాలికలు కలిపి ఎనిమిది వందల యాభైతొమ్మిదిమందిపరీక్షలురాయగా ఎనిమిది వందల నలభై ఐదు మంది పాసయ్యారని,పద్నాలుగు మంది ఫెయిలయ్యారని ,తొంభై ఎనిమిది పాయింట్ ముప్పై ఏడు శాతం పర్సంటేజ్ వచ్చిందని ఆయన తెలుపుతూ,యు ఆర్ జె సి బాలికలు వైరా,టి డబ్ల్యు ఆర్ ఎస్ బాలురు దమ్మపేట, యు ఆర్ జె సి బాలురు సింగరేణి, యు ఆర్ జె సి బాలురుతిరుమలేయపాలెం,ఎస్ ఓ ఈ బాలురు ఖమ్మం పాఠశాలలు వంద శాతం పర్సంటేజ్ వచ్చిందని,ఎస్ ఓ ఈ ఖమ్మం సిద్ధం రానా ఐదు వందల ఎనభై మూడు మార్కులు,మని తేజ యాభై ఆరు మార్కులతో పాసయ్యారని, ప్రిన్సిపాల్ అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

# నా బిడ్డ భవిష్యత్తుని కాపాడండి...

## మూడు సంవత్సరాల చదువు ఆగమైపోయింది..

## మీ దిక్కున్న చోటు చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్న కేఎల్ఆర్ కాలేజ్ చైర్మన్ , ప్రిన్సిపాల్.

## విద్యార్థిని తల్లిదండ్రులు పి.రవీందర్ విమల.





**అక్షర కలం/పినపాక.**

గత నెల జనవరి మాసం రెండవ తేదీ ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొండికుంట అటవీ ప్రాంతం ప్రధాన రహదారి పై కేఎల్ఆర్ కాలేజ్ విద్యార్థులు బస్సులో కాలేజ్ కి వెళ్తున్న సందర్భంగా ప్రమాదవశాత్తు బస్సు బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న విద్యార్థిని విద్యార్థులు కు తీవ్ర గాయాలయ్యాయి. విద్యార్థులు ఆహాకారాలు చేస్తున్న సమయంలో అటువైపు వెళ్తున్న ప్రయాణికులు, స్థానికులు కలిసి బస్సులో ఇరుక్కుపోయిన విద్యార్థిని విద్యార్థులను బయటకు తీసి 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇదే ప్రమాదంలో కుడి చేయి మొత్తంగా నుజ్జునుజై ఆర్తనాదాలు చేసిన మణుగూరు మేదరి బజారుకు చెందిన పేరుబోయిన స్వర్ణాంబిక డిప్లమా త్రిబుల్ ఈ విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో స్వర్గంబిక తల్లిదండ్రులైన పేరు బోయిన రవీందర్ విమలలు కలిసి కాలేజీ యాజమాన్యంతో తమ కూతురి పరిస్థితి గురించి నిలదీయడంతో,కాలేజీ చైర్మన్ నాగమణి, ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి లు తామే మెరుగైన వైద్యం చేయిస్తామని, చదువు పట్ల కూడా తామే బాధ్యతగా వహిస్తామని నమ్మబలికించి ప్రస్తుతం రెండు నెలల నుండి వైద్యం చేయించకుండా వదిలేశారని, అదే విధంగా తమ కూతురు మూడు సంవత్సరాల చదువు, పరీక్షలు రాయించకుండా చేసిన చైర్మన్ ప్రిన్సిపాల్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బుధవారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లోని టిడిపి కార్యాలయంలో పేరు బోయిన రవీందర్ విమల దంపతులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తమ గోడును వెల్లబుచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేఎల్ఆర్ కాలేజ్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా నా బిడ్డ భవిష్యత్తు ఆగమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదంలో కుడి చేయి పూర్తిగా విరిగిన మా కూతురుని చూస్తుంటే గుండె తరుక్కు పోతుందని కన్నీటి పర్యంతమ య్యారు.కాలేజ్ బస్సు ప్రమాదంలో నా కూతురు చేయి విరగడంతో ఎక్కడ మేము కేసు పెడతామో అని భయపడ్డా కాలేజీ చైర్మన్ నాగమణి మరియు ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డిలు నా బిడ్డకు మెరుగైన వైద్యం అలాగే, చదువు లో సహాయం చేస్తామని, పరీక్షలు రాయనిస్తామని చెప్పి హామీ ఇచ్చారని అన్నారు.అయితే రెండు నెలలుగా వైద్యం చేయించకుండా ఆపేసారని పేర్కొన్నారు.అదేవిధంగా ఎగ్జామ్స్ లో పరీక్షలు రాయినియ కుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నా కూతురు ఆరోగ్యంగానే ఉందని ఫేక్ సర్టిఫికెట్ సృష్టించి నా కూతురును ఎగ్జామ్ రాయకుండా చేశారని ఆగ్రహం వెలిబుచ్చారు. ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలుకు రక్షణ లేకుండా చేస్తున్న కే ఎల్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యంపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కఠిన చర్యలు తీసుకొని మా కూతురు కి న్యాయం చేయాలని పేరు బోయిన రవీందర్ విమల విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్‌కు ఎస్పీ నివాళి





**మహబూబ్‌నగర్. 29. :**

విధి నిర్వహణలో నిబద్ధతకు నిలువుదోరణిగా నిలిచిన కానిస్టేబుల్ గోపాల్ సింగ్ మృతి పట్ల జిల్లా పోలీస్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ పరిధిలో ఈ నెల 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హన్వాడ పోలీస్ స్టేషన్‌కు చెందిన గోపాల్ సింగ్ (పి.సి. 612) చికిత్స పొందుతూ 28న కన్నుమూశారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయనను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, తలకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ మలక్‌పేట్‌లోని యశోద ఆసుపత్రికి మార్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన ప్రాణాలు కోల్పోయారు. బుధవారం నిర్వహించిన అంత్యక్రియలకు జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ హాజరై కోయిలకొండ మండలంలోని అమ్రియా నాయక్ తండలో గోపాల్ సింగ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. 2002 బ్యాచ్‌కు చెందిన గోపాల్ సింగ్ క్రమశిక్షణతో విధులు నిర్వహించిన సిబ్బందిగా గుర్తింపు పొందారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె, కుమారుడు ఇంటర్ చదువుతుండగా, చిన్న కుమార్తె పదవ తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా గోపాల్ సింగ్ కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం తరఫున లభించే ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ గోపాల్ సింగ్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ గాంధీ నాయక్, కోయిలకొండ ఎస్ఐ తిరుపాజీ పాల్గొన్నారు.

# ఇండ్ల గణన జాబితా బాధ్యతాయుతంగా చేపట్టాలి: తహసీల్దార్ కిస్యా నాయక్



హన్వాడ: జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించనున్న ఇండ్ల గణన ప్రక్రియను ఎన్యూమరేటర్లు అత్యంత బాధ్యతాయుతంగా చేపట్టాలని ఛార్జ్ ఆఫీసర్, తహసీల్దార్ కిస్యా నాయక్ సూచించారు. ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరించడం ద్వారా గణాంకాల విశ్వసనీయత పెరుగుతుందని, ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్యూమరేటర్లకు మూడు రోజులపాటు నిర్వహించిన మూడో విడత సెన్సస్ శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. శిక్షణలో గణన విధానం, ఫారమ్‌ల భర్తీ, డిజిటల్ యాప్ వినియోగం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్, హన్వాడ ఎంపిడిఓ యశోదమ్మ, మాస్టర్ ట్రైనర్లు పాండురంగ, జగదీశ్వర్ రెడ్డి, ఏఎస్ఓ ఫౌజియా బేగం, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిస్యా నాయక్, ఎంపిడిఓ యశోదమ్మ, మాస్టర్ ట్రైనర్లు, ఏఎస్ఓలను ౹ాౘఖ యా హన్వాడ మండల అధ్యక్షుడు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన తహసీల్దార్‌కు పాల్గొన్న వారంతా కృతజ్ఞతలు తెలిపారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు ఆర్ దశరథ్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29:**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మంచిర్యాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పరిశీలకులు ఆర్ దశరథ్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళ లతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు ఓటర్ సర్వీస్ పోర్టల్ ఫ్రెజూం://జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ, ఫ్రెజూం://జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవలు, దినసరి, ఇతరులు), వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని, సవరించాలని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో ఓటు నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలకు మారిన ఓటర్లను ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని తెలిపారు. జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానల్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# ఎస్సీ సర్టిఫికెట్ల జారీ, ధృవీకరణ ప్రక్రియపై తక్షణ పునఃసమీక్ష చేయాలి

**బీజేపీ ఎస్సీ మోర్చాప్రధాన కార్యదర్శి ఒరుగంటి చంద్రశేఖర్**



**జగిత్యాల ఏప్రిల్ 29 (అక్షర కలం)**

జిల్లాలో ఎస్సీ సర్టిఫికెట్ల జారీ మరియు ధృవీకరణ ప్రక్రియపై తక్షణ పునఃసమీక్ష చేయాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చాప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్కు వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా ఓరుగంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ సర్టిఫికెట్ల జారీ మరియు ధృవీకరణ ప్రక్రియపై తక్షణ పునఃసమీక్ష చేయాలని, 1950 షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ ప్రకారం హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందని వ్యక్తులు ఎస్సీ హోదాకు అర్హులు కారని స్పష్టం చేసింది.క్రిస్టియన్ లేదా ఇస్లాం మతాలకు మారిన వెంటనే ఎస్సీ హోదా పూర్తిగా కోల్పోతారని కోర్టు తెలిపిందని అన్నారు. సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విధంగా ఎస్సీ హోదా కేవలం జననంతో కాకుండా మతంతో అనుసంధానమై ఉందని, నిజమైన అర్హులకు మాత్రమే ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా రెవెన్యూ శాఖ కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా పరిపాలన అధికారులు తక్షణ చర్యలు తీసుకొని నిజమైన ఎస్సీ దారులకు న్యాయం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమములో జులుర్తి దివాకర్, కుమ్మరి తిరుపతి, మరిపెల్లి సత్యం, గంగుల కొమురెల్లి, ఇటిక్యాల రాము, ఎనుగందుల శ్రీనివాస్, భన్న సంజీవ్, తడగొండ అంజన్న , సిరికొండ గంగారెడ్డి, శేఖర్, సంగెం కళ్యాణ్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కగా జనగణన జరగాలి.....



**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 29(అక్షర కలం):-**

పక్కాగా జనగణన జరగాలని , ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి సూచించారు. బుధవారం నిజాంపేట మండల కేంద్రంలో జనగణన తీరును డోర్ టు డోర్ తిరిగి పరిశీలించారు.అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ జనగణను పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రజల నుంచి పూర్తి సమాచారాన్ని రాబట్టాలని, జనగణనలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తూకం ప్రక్రియను పరిశీలించారు. సరిగా తూకం వేయాలని, సజావుగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజారోహణ .. దేవతాహ్వానం

**మంగపేట, ఏప్రిల్ 29 ( అక్షర కలం )**



: రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులోని శ్రీ హేమాచల (మల్లూరు) లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజల అనంతరం ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, శ్రీ హేమాచల ( మల్లూరు ) లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవనకుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చందు శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ ( బాబీ ), అనిపెద్ది రాజీవ్ నాగ శర్మ తదితరుల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం, శ్రీ వేణుగోపాల స్వామికి స్నపనం, శ్రీ కృష్ణ సహస్ర నామార్చన, స్తోత్ర పారాయణ హవనం తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం దేవతాహ్వానం, భేరి పూజ, బలి హరణ, నివేదన, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎం.వీరాస్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్, పాల్గొన్నారు.

# పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

**ములుగు జిల్లా , మంగపేట ( అక్షర కలం ) :**



మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అక్కెనపెల్లి వెంకటేశ్వర్లు ఇద్దరు కుమార్తెలు అక్కెనపెల్లి రీత్విక, మధుమిత బుధవారం విడుదలైన ఎస్ఎస్సీ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఉత్తమ జీపీఏ సాధించిన అక్కెనపెల్లి రీత్విక, మధుమిత అనే ఇద్దరు స్టూడెంట్స్ ను మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది దాగం ఆదినారాయణ బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించి మేమెంటో అందజేశారు. ఈ సందర్భంగా దాగం ఆదినారాయణ మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ, అంకితభావంతో, ఇష్టపడి చదువుతూ మరిన్ని విజయాలు సాధించాలని, కన్న వారికి , పుట్టి పెరిగిన ఊరికి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు.

# రైతు రోషం





## అధికారిపై బరువు... ప్రాణం పోయే వరకూ బాధే సరువు.!

## మిల్లర్ల వేధింపులు తట్టుకోలేక పిఏసిఎస్ ఇన్ఛార్జ్ ఆత్మహత్యాయత్నం..!

## నా చావుతోనైనా సమస్యలు తీరాలి

## సెల్ఫీ వీడియో తీసుకొని ఘాతుకం

## కొనసాగుతున్న చికిత్స.!

## త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థుల ప్రార్థన

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లాలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుని కలకలం రేపింది. కనగల్ మండలం బచ్చన్నగూడెంలో ఉన్న పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇన్ఛార్జ్గా పనిచేస్తున్న కొప్పుల సైదులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారి తీసింది. ఈ సంఘటన గ్రామంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సైదులు ఆత్మహత్యాయత్నానికి ముందు విడుదల చేసిన సెల్ఫీ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో ఆయన తీవ్ర మనోవేదనతో మాట్లాడడం గమనార్హం. ధాన్యం సేకరణలో ఎదురవుతున్న సమస్యలు, ముఖ్యంగా మిల్లర్ల నుండి వస్తున్న వేధింపులు, అలాగే రైతుల నుండి వస్తున్న ఒత్తిడి తాను తట్టుకోలేకపోతున్నానని ఆయన పేర్కొన్నారు. తనపై బాధ్యతలు అధికంగా పెరగడం, పరిష్కారం కాని సమస్యలు రోజురోజుకూ తీవ్రమవ్వడం తనను ఈ దారుణ నిర్ణయానికి నెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. నా ఆత్మహత్యతోనైనా ఈ సమస్యలు పరిష్కారం కావాలి. కొనుగోళ్లు సజావుగా సాగాలి” అని సైదులు వీడియోలో చెప్పిన మాటలు ప్రతి ఒక్కరినీ కదిలించాయి. ఈ వీడియో బయటకు రావడంతో గ్రామ ప్రజలు, ముఖ్యంగా రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రానికి చేరుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న ఆలస్యం, మిల్లర్ల అన్యాయాలు, తగిన సౌకర్యాల లేమి కారణంగా తమకు నష్టాలు వాటిల్లుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. సైదులు వంటి అధికారులు కూడా ఈ ఒత్తిడిని తట్టుకోలేక ఇలాంటి నిర్ణయాలకు దిగడం పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో స్పష్టంగా చూపుతోందని రైతులు అంటున్నారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సైదులు పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయనను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్యులు ఆయన ఆరోగ్య పరిస్థితిని గమనిస్తూ చికిత్స కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో రైతులు, స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయడం, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడం, కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సైదులు ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. వ్యవసాయ రంగంలో ఉన్న సమస్యలు, ముఖ్యంగా ధాన్యం కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. బాధ్యతల ఒత్తిడి, పరిపాలనా లోపాలు, మధ్యవర్తుల వ్యవహారం, అంతా కలిపి ఈ పరిస్థితికి కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. రైతులకు న్యాయం జరిగేలా, అధికారులకు సరైన మద్దతు లభించేలా సమగ్ర విధానాలు అమలు చేయాలని వారు పేర్కొంటున్నారు. సైదులు ఆత్మహత్యాయత్నం ఒక వ్యక్తిగత ఘటనగా కాకుండా వ్యవసాయ రంగంలో ఉన్న వ్యవస్థాపక సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన ఘటనగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని అందరూ ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎదురుచూస్తున్నారు.

### బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే...

ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న కొప్పుల సైదులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలి



**మంగపేట, ఏప్రిల్ 29 ( అక్షర కలం ) :**

యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంగపేట రెండవ యస్ఐ శ్రీకాంత్ అన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణించడంలో డ్రగ్స్ ప్రభావం అనే విషయంపై ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ లో యువతకు, ఆటో డ్రైవర్లకు బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి, మద్యపానం, ధూమపానం, మాదక ద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు. చెడు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఎక్కడైనా, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ రవాణ చేస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని , సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# ఎంపీ వద్దిరాజు ప్రకటన

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ తెలిదేవర భానుమూర్తి మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం తెలిపారు.తొలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి నల్లగొండ జైలుకు వెళ్లిన ఆయన,అప్పటి నుంచే తెలంగాణ మాండలికంలో కవిత్వం, కథలు రాసి ప్రజల్లో చైతన్యం పెంపొందించారని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పాత్రికేయుడిగా పలు పత్రికల్లో పని చేసిన భానుమూర్తి తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై వ్యాసాలు రాశారన్నారు.ఆయన మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని చెప్పారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు తీవ్ర సానుభూతి తెలియజేస్తూ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ఇల్లందు ఎస్ ఎస్ సి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్.

**అక్షర కలం / ఇల్లందు.**



ఇల్లందు పట్టణం స్టేషన్ బస్తీ లోని ప్రముఖ ఇంగ్లీష్ మీడియం ప్రియదర్శిని హై స్కూల్ విద్యార్థులు 21 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా 21 మంది ఉత్తీర్ణులు అయ్యారని 100% ఫలితాలు సాధించామని ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మహేందర్ తెలిపారు. 21 మంది విద్యార్థులలో కే.అమూల్య 600 మార్కులకు గాను 554 మార్కులు సాధించి పట్టణ విద్యా ప్రమాణాల లో అగ్రగామిగా నిలిచిందని, ఉత్తీర్ణులైన 21 మంది విద్యార్థులలో 8 మంది 500 పైగా మార్కులు సాధించారని ఇంతటి ఘనవిజయాన్ని అందించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

# ఆధ్యాత్మిక శోభితం.. కోక్యాతండా

## – కన్నులపండువగా కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ

## – వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొంగులేటి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కూసుమంచి : మండలంలోని కోక్యాతండాలో బుధవారం ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభం, నాభిశిల, బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాల ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.





### మంత్రోచ్ఛారణలతో మారుమోగిన తండా

ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజల్లో ఆయన పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955